షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 265 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 7 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 265 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 7 August 2024 PAGES : 8 PRICE : 5/-

# సూటిగా.. సుత్తిలేకుండా!

- గతంతో పోలిస్తే ఈసారి వినూత్నంగా నిర్వహించిన తీరు ఇది
- సుదీర్ఘమైన ప్రసంగాలు లేవు! పేజీలకొద్దీ ప్రజెంటేషన్లు లేవు!
- అంతా... క్లుప్తంగా, స్పష్టంగా, సూటిగా, సుత్తిలేకుండా!
- కలెక్టర్ల కాన్ఫరెన్స్ జరిగిన తీరిది!
- టీచర్లకు ఆ భారం తప్పించిన ఏపీ ప్రభుత్వం..
- బాత్‌రూమ్‌ల ఫొటోల యాప్‌కు ఫుల్‌స్టాప్
- బాత్‌రూమ్ ఫొటోలు తీసి అప్‌లోడ్ చేసే యాప్‌ను పాఠశాల విద్యాశాఖ తొలగించింది.



**అమరావతి**

గత ప్రభుత్వం వివాదాస్పద రీతిలో ప్రవేశపెట్టిన బాత్‌రూమ్‌ల ఫొటోల యాప్‌కు చంద్రబాబు ప్రభుత్వం ఫుల్‌స్టాప్ పెట్టింది. బాత్‌రూమ్ ఫొటోలు తీసి అప్‌లోడ్ చేసే యాప్‌ను పాఠశాల విద్యాశాఖ తొలగించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు ఆదేశాలు జారీ చేశారు. గత ప్రభుత్వం పాఠశాలల్లో అనేక రకాల యాప్‌లు తీసుకొచ్చింది. ప్రతిరోజూ టీచర్లు ఆ యాప్‌లు వినియోగించి సమాచారం అప్‌లోడ్ చేసే విధానాన్ని ప్రారంభించింది. అందులో ఒకటి బాత్‌రూమ్ ఫొటోల క్యాప్చరింగ్ యాప్ ప్రతిరోజూ ఉదయం పాఠశాలకు రాగానే టీచర్లు బాత్‌రూమ్‌ల పరిశుభ్రతను తెలిపేలా వాటి ఫొటోలను - మిగతా3లో



## 980 మందితో జగన్‌కు భద్రత అవసరమా?

- ఐదేళ్లలో ప్రజలను పీడించుకుతిన్నారు
- జగన్ బాధితులు పులివెందుల నుంచి ప్రజాదర్బార్‌కు పెద్ద సంఖ్యలో వస్తున్నారు
- ఒక గ్రామ జనాభా అంత సెక్యూరిటీ జగన్ కావాలని అడుగుతున్నారు
- ప్రతిపక్ష హోదా కావాలంటే పది శాతం అసెంబ్లీలో సీట్లు ఉండాలనే విషయం జగన్‌కి తెలియదా

**అమరావతి**

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్లలో ప్రజలను పీడించకుతిన్నారని.. ప్రజా సమస్యలను గాలికొదిలేశారని హోం మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. మంగళవారం నాడు పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి అనిత వినతులు స్వీకరించారు. జగన్ హయాంలో - మిగతా3లో

## రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ఎందుకు విధించకూడదు

- చంద్రబాబు హామీలను అమలు చేయాలి
- గవర్నర్ జోక్యం చేసుకొని దాడులను అరికట్టాలి
- ఈ ప్రభుత్వంపై అప్పుడే వ్యతిరేకత
- మేనిఫెస్టోలో చెప్పిన హామీలు ఇప్పటి వరకు ఒక్కటి కూడా అమలు చేయలేదు.
- రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా ఇవ్వలేదు.



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో దాడులు ప్రోత్సహించడం ఆపి గవర్నెన్స్ మీద ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టి సారించాలని మాజీ మ్నుఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ఎందుకు విధించకూడదని ప్రశ్నించారు. గవర్నర్ జోక్యం చేసుకొని దాడులను అరికట్టాలని కోరారు. "రాష్ట్రంలో వ్యవసాయం దుర్భర స్థితిలో ఉంది. మేనిఫెస్టోలో చెప్పిన హామీలు ఇప్పటి వరకు ఒక్కటి కూడా అమలు చేయలేదు. రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా ఇవ్వలేదు. రైతులు, బడులకు పొయే పిల్లలని మోసం చేశాడు. ఫీజు రీయింబర్స్ మెంట్ తీసుకుంటున్న పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో ఫీజులు కట్టలేని పరిస్థితిని ప్రభుత్వం తీసుకువచ్చింది. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా దాడులు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. వైసీపీ అధికారంలో ఉండగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశాం" అని జగన్ తెలిపారు. - మిగతా3లో



## బంగ్లాదేశ్‌లో దారుణం...

- హోటల్‌కు నిప్పు... 24 మంది సజీవదహనం!
- 21 రోజులుగా విద్యార్థి సంఘాల ఆందోళనలు
- జషోర్ జిల్లాలో ఓ హోటల్‌కు నిప్పు
- మృతి చెందిన 24 మందిలో ఒకరు ఇండోనేషియా పౌరుడు

# వైసీపీకి షాక్!

- గత పాలనలో జరిగిన తప్పులు ఒక్కొటి వెలుగులోకి
- మరోవైపు వైసీపీకి శ్రేణులు, నేతల షాక్
- ఐదుగురు కార్పొరేటర్లకు పవన్ కల్యాణ్ కండు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.
- 'డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జనసేనలో చేరికలు ప్రారంభం



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ పార్టీ ఒక్కో షాక్ తగులుతోంది. గత పాలనలో జరిగిన తప్పులు ఒక్కొటి వెలుగులోకి వస్తోన్నాయి. మరోవైపు వైసీపీకి శ్రేణులు, నేతలు షాక్ ఇస్తున్నారు. విశాఖపట్టణానికి చెందిన కార్పొరేటర్లు వైసీపీని వీడారు. జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఐదుగురు కార్పొరేటర్లకు పవన్ కల్యాణ్ కండు వేసి సాదరంగా పార్టీలోకి హ్వానించారు. - మిగతా3లో



## ఏపీ ఆర్థిక శాఖ శ్వేతపత్రాన్ని పార్లమెంటులో ఎంపీలందరికీ ఇస్తాం

- లావు శ్రీకృష్ణదేవరాయలు
- ఆర్థిక బిల్లుపై లోక్ సభలో చర్చ
- ఏపీ ఆర్థిక పరిస్థితిని లోక్ సభ ముందుంచిన టీడీపీ ఎంపీ లావు
- ఐదేళ్లలో ఏపీ తీవ్రంగా నష్టపోయిందని వెల్లడి
- ఏపీకి కేంద్రం చేయూతనివ్వాలని విజ్ఞప్తి

**న్యూఢిల్లీ**

ఏపీ ఆర్థిక పరిస్థితిపై టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు లోక్ సభలో ప్రస్తావించారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేసిన ఏపీ ఆర్థిక శాఖ శ్వేతపత్రాన్ని పార్లమెంటులో ఎంపీలందరికీ ఇస్తామని వెల్లడించారు. ఆర్థిక బిల్లుపై చర్చ సందర్భంగా లావు శ్రీకృష్ణదేవరాయలు లోక్ సభలో మాట్లాడుతూ ఈ విషయం తెలిపారు. బిల్లుపై చర్చ సందర్భంగా ఏపీ ఆర్థిక పరిస్థితిని ఆయన లోక్ సభ దృష్టికి తీసుకెళ్లారు. "ఇటీవలే ఏపీ ప్రభుత్వం ఆర్థిక శాఖపై శ్వేతపత్రం తీసుకువచ్చింది. దాని ప్రతులను పార్లమెంటు సభ్యులందరికీ అందిస్తాం. ఏపీ - మిగతా3లో

## పార్లమెంట్ కీలక కమిటీల్లో టీడీపీ ఎంపీలకు చోటు

- మాగుంట, వేమిరెడ్డి, లక్ష్మీనారాయణ, పార్థసారథి, కృష్ణప్రసాద్ లకు పార్లమెంట్ కమిటీల్లో స్థానం
- కేంద్రంలో టీడీపీకి ప్రాధాన్యత పెరిగిందని అంటున్న రాజకీయ వర్గాలు
- ఎన్డీయే కూటమిలో భాగస్వామ్య పక్షంగా ఉన్న టీడీపీ



## విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

- ఈ నెల 13 వరకు నామినేషన్ల స్వీకరణ
- ఈ నెల 14 నుంచి 16 వరకు నామినేషన్ల ఉపసంహరణ
- ఈ నెల 30న పోలింగ్... సెప్టెంబరు 3న ఓట్ల లెక్కింపు
- ఇప్పటికే బొత్సను అభ్యర్థిగా ప్రకటించిన వైసీపీ
- త్వరలోనే కూటమి అభ్యర్థిని ప్రకటించనున్న సీఎం చంద్రబాబు



# సూటిగా.. సుత్తిలేకుండా!

-మొదటిపేజీ తరువాయి

తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ఇలా తమతో బాత్‌రూమ్‌ల ఫొటోలు తీయించడం అవమానకరంగా ఉందని, ఈ ఒక్క యాప్‌ను వెంటనే తొలగించాలని అప్పట్లో టీచర్లు గగ్గోలు పెట్టారు. కానీ ప్రభుత్వం వినిపించుకోలేదు. అయితే, ఇది టీచర్లను అవమానించినట్లుగా ఉందని భావించిన టీడీపీ ప్రభుత్వం ఆ యాప్‌ను పూర్తిగా తొలగించింది. యాప్‌ను తొలగించినందుకు ఏపీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.హృదయరాజు, ఎస్.చిరంజీవి, నోబుల్ టీచర్స్ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకట్రావు, బి.హైమారావు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

సుదీర్ఘమైన ప్రసంగాలు లేవు! పేజీలకొద్దీ ప్రజెంటేషన్లు లేవు! అంతా... క్లుప్తంగా, స్పష్టంగా, సూటిగా, సుత్తిలేకుండా! కలెక్టర్ల కాన్ఫరెన్స్ జరిగిన తీరిది! ముఖ్యమంత్రి చంద్రబాబు గతంతో పోలిస్తే ఈసారి వినూత్నంగా దీనిని నిర్వహించారు. సంబంధిత అంశాలపై తమ ప్రాధాన్యాలు ఏమిటో... తమకేం కావాలో ఆయన స్పష్టంగా చెప్పారు. సీనియర్ అధికారులు కూడా సుదీర్ఘ వివరణలతో సమయం తినేయకుండా విషయం సూటిగా చెప్పేలా సీఎం జాగ్రత్త తీసుకొన్నారు. వారి ప్రజెంటేషన్లలో ఎక్కడైనా ఏదైనా లోపం కనిపిస్తే అక్కడికక్కడే ఆ విషయాన్ని మొహమాటం లేకుండా చెప్పారు. దీంతో



ఆయన అన్నీ సునిశితంగా గమనిస్తున్నారనే సంకేతాలు వెళ్లాయి. గతంలో చంద్రబాబు హయాంలో కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండు రోజులు జరిగేది. చిన్న చిన్న విషయాలపైనా కొందరు అధికారులు సుదీర్ఘ చర్చలు పెట్టేవారు. ఈసారి దానికి అవకాశం లేకుండా సమావేశాన్ని ఒక రోజుకు పరిమితం చేశారు.

### సంక్షిప్తంగా వెళ్దాం.. సీఎం చంద్రబాబు

మధ్యాహ్నం భోజన విరామ సమయంలో తదుపరి అజెండాకు సమయం సరిపోదేమో అన్న అనుమానాన్ని కొందరు అధికారులు వ్యక్తం చేశారు. "సమయం ఎలా వాడుకోవాలో మన చేతిలో ఉంటుంది. మొత్తం అజెండాను తాను పూర్తి చేస్తాను. కొంత సంక్షిప్తంగా వెళ్దాం" అని చంద్రబాబు అన్నారు. ఆ మాట ప్రకారమే తర్వాత సమీక్షలు వేగంగా నడిపించారు. అధికారుల ప్రజెంటేషన్లు అసమగ్రంగా ఉంటే అప్పటికప్పుడే చంద్రబాబు తప్పుపట్టారు. రోడ్లు భవనాలు, రవాణా శాఖల ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ప్రజెంటేషన్‌పై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. 'గతంలో ఏం తప్పులు జరిగాయో... మీ శాఖల్లో నెలకొన్న పరిస్థితి ఏమిటో చెప్పకుండా అందంగా ప్రజెంటేషన్ ఇస్తే ఏం ఉపయోగం? సమస్య ఏమిటో... ఎలా మొదలైందో కూడా చెప్పాలి కదా' అని ఆయన వ్యాఖ్యానించారు. వైద్య శాఖ కార్యదర్శి కృష్ణబాబు తన ప్రజెంటేషన్ ఇస్తున్నప్పుడు ముఖ్యమంత్రి జోక్యం చేసుకొన్నారు. అంబులెన్సులు సకాలంలో వెళ్తున్నాయో లేదో చూడటానికి ఏం వ్యవస్థ ఉందని ఆయన ప్రశ్నించారు. అటువంటిది ఏమీ లేదని కృష్ణబాబు చెప్పారు. అటువంటి వ్యవస్థ పెట్టుకోకుండా... వాటిని సక్రమంగా పర్యవేక్షించకుండా ఇక్కడ మనం ఎన్ని మాట్లాడుకొన్నా ఏం ఉపయోగం లేదని... అటువంటి వ్యవస్థను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రికి అన్ని అంశాలపై పట్టు ఉందని... అన్నీ గమనిస్తున్నారని అర్థం కావడంతో అధికారులు కూడా తమ ప్రజెంటేషన్లలో అవసరమైన మేరకే వివరించి, మిగిలిన వాటిని తగ్గించేయడం కనిపించింది.

# పవన్ స్వరంలో మార్పు

**విజయవాడ :** నాయకుడు.. పాలకుడుగా మారితే స్వరంలో మార్పు వస్తుంది. వ్యవహార శైలిలో మార్పు వస్తుంది.ఈ విషయంలో పవన్ కళ్యాణ్ ఒక ఉదాహరణ.జనసేన అధినేతగా పవర్ ఫుల్ వాయిస్ వినిపించారు పవన్.అదే పవన్ డిప్యూటీ సీఎం గా మారారు. 50 రోజుల కిందట బాధ్యతలు చేపట్టారు. కానీ మునుపటిలా ఆ స్వరం వినిపించడం లేదు. మాటల వేడి కూడా తగ్గింది. సినీ రంగంలో అనతి కాలంలోనే ఎదిగారు పవన్.తనకంటూ ఒక మేనరిజం ఏర్పాటు చేసుకున్నారు.అందుకే సక్సెస్ అయ్యారు. సినిమాల సక్సెస్ తో పని లేకుండా.. తెలుగు పరిశ్రమలో అగ్రనటుడుగా వెలుగొందారు. పవర్ స్టార్ అన్న బిరుదు దక్కించుకున్నారు. జనసేన పార్టీ స్థాపించిన తర్వాత కూడా అదే పవర్ ను కొనసాగించారు.2014 నుంచి 2019 వరకు ఆయన ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకపోయినా..బలమైన రెండు ప్రాంతీయ పార్టీలకు దీటుగా తన రాజకీయాన్ని నడిపించారు.2019లో పోటీ చేశారు. తాను పోటీ చేసిన రెండు నియోజకవర్గాల్లో ఓడిపోయారు. కేవలం ఒకే ఒక స్థానంలో తన పార్టీ గెలిచింది. అయినా సరే 151 స్థానాలు దక్కించుకున్న వైసీపీకి గత ఐదేళ్లుగా చుక్కలు చూపించారు.ఆయన ప్రజల్లోకి వచ్చిన ప్రతిసారి అప్పటి మంత్రులు,వైసీపీ నేతలకు నిత్యం పనే. పవన్ విమర్శలకు ఎలా తిప్పి కొట్టాలో తెలియక సతమతమయ్యేవారు. అంతలా అప్పుడు రాజకీయాలను శాసించారు పవన్. ఆయన నోటి నుంచి వచ్చే ప్రతి మాట తూటాలా మారేది. ప్రత్యర్థి



గుండెలను చీల్చుకుంటూ పోయేది. అయితే అటువంటి వ్యక్తి చేతికి అధికారం వచ్చేసరికి సమూల మార్పులు ఉంటాయని అంతా భావించారు. కానీ గత 50 రోజుల్లో కేవలం సమీక్షలు,సమావేశాలు కొనసాగిస్తున్నారు.క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి రావడం లేదుపవన్ డిప్యూటీ సీఎం తో పాటు నాలుగు మంత్రి పదవులను స్వీకరించి 50 రోజులు దాటుతోంది. కానీ గతం మాదిరిగా చురుకుతనం, పవర్ ఫుల్ నేతృత్వం కనిపించడం లేదు. అయితే అది అధికారంలో ఉన్నప్పుడు చెల్లదు కూడా. ఒక అధినేతగా పవర్ ఫుల్ నేతగా ఎదిగిన పవన్..అధికారం చేపట్టాక ఆ స్థాయిలో ప్రతాపం, ప్రభావం చూపలేకపోతున్నారు.చేతిలో ఆరు మంత్రిత్వ శాఖలు ఉన్నాయి. ఆపై డిప్యూటీ సీఎం హోదా ఉంది. అయినా సరే అధికార దర్పం చూపేందుకు పవన్ ఇష్టపడడం లేదు.వాస్తవానికి పవన్ కూటమి ప్రభుత్వంలో హోం మంత్రి పదవి నిర్వర్తిస్తారని అంతా భావించారు. సీఎం తరువాత అంతటి పెద్ద పదవి అదే. సహజంగానే జనసైనికులు సైతం హోం మంత్రి పదవిలో పవన్ ను చూడాలనుకున్నారు. కానీ పవన్ మాత్రం దర్పం కంటే..ప్రజలకు మెరుగైన పాలన అందించే శాఖల కే ఇష్టపడ్డారు.ముఖ్యంగా గ్రామీణ నేపథ్యం ఉన్న శాఖలను ఎంచుకున్నారు. పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి,పర్యాటక, అటవీ శాఖ..ఇలా పల్లెపాలనకు సంబంధించిన అన్ని రకాల శాఖలను తన వద్ద ఉంచుకున్నారు.అయితే మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత పవన్ దూకుడు తగ్గింది. సహజంగానే ఇది జనసైనికులకు మింగుడు పడని అంశం.అందుకే పవన్ క్షేత్రస్థాయిలోపర్యటనలు చేయాలని వారు ఆశిస్తున్నారు. గతం మాదిరిగా సమకాలీన రాజకీయ అంశాలపై స్పందించాలని కోరుకుంటున్నారు. అయితే శాఖలపై పట్టు పెంచుకునేందుకు పవన్ ప్రయత్నిస్తున్నారు.తన చుట్టూ యువ, నిజాయితీ అధికారులను నియమించుకుంటున్నారు. ప్రతిపక్షం మాదిరిగా అధికారంలో ఉన్నవాళ్లు మాట్లాడడం కుదరని పనిగా తేల్చి చెబుతున్నారు. శాసనసభలో సైతం ఇదే విషయాన్ని ప్రకటించారు. తాను తప్పు చేసినా.. కఠిన చర్యలు తీసుకోవాలని నేరుగా స్పీకర్ నే కోరారు. ఒక విధంగా చెప్పాలంటే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రశ్నించే స్థాయిలో ఉంటారు. అధికారంలోకి వస్తే సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ఈ విషయం తెలుసు కనుక పవన్ తనపని తాను చేసుకుంటున్నారు.అవసరమైతేనే మాట్లాడుతున్నారు.

# పాదయాత్రకు సిద్ధమౌతున్న షర్మిళ

**విజయవాడ :** వైఎస్ షర్మిల పాదయాత్ర చేస్తారా? రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసేందుకు సిద్ధపడ్డారా? ఇందుకు సంబంధించి సన్నాహాలు చేస్తున్నారా? మూడు విడతల్లో చేపట్టనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. పిసిసి అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన ఆమె దూకుడుగా కొనసాగుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కంటే.. వైసిపి ఓటమికి ఎక్కువగా పని చేశారు. తాను అనుకున్నది సాధించారు. జగన్ ను గద్దె దించాలని లక్ష్యంతో పనిచేసిన ఆమె సక్సెస్ అయ్యారు. వైసీపీ ఓటమితోనే పార్టీ క్యాడర్ తో పాటు నాయకులు కాంగ్రెస్ పార్టీ వైపు వస్తారని భావిస్తున్నారు. అందుకే ఇప్పుడు పాదయాత్ర చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఒక రకమైన చేంజ్ కనిపిస్తుందని అంచనా వేస్తున్నారు. వైసీపీకి ఘోర పరాజయంతో జగన్ రాష్ట్రంలో ఉండేందుకు కూడా ఇష్టపడడం లేదు. వైసీపీ సీనియర్లు సైలెంట్ అయ్యారు. జూనియర్లు సైతం జగన్ కు దూరంగా జరుగుతున్నారు. ఇటువంటి తరుణంలో పాదయాత్ర చేస్తే ప్రజల్లో స్థానాన్ని సంపాదించుకోవడంతోపాటు వైసిపి క్యాడర్ను కాంగ్రెస్ వైపు మళ్లించవచ్చని భావిస్తున్నారు షర్మిల. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ వ్యూహం పనిచేసింది. వైసిపి ఓడిపోయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. కాంగ్రెస్ పార్టీకి కావాల్సింది కూడా ఇదే. అందుకే వైసిపి నేతలను ఆకర్షించే పనిలో పడింది కాంగ్రెస్. అందుకే షర్మిల పాదయాత్రకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో.. మూడు విడతల్లో పాదయాత్ర చేసేందుకు షర్మిల సిద్ధపడినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలు వచ్చి రెండు నెలలు దాటకముందే ఆమె ఇలాంటి నిర్ణయం తీసుకోవడం విశేషం.తెలుగు నాట పాదయాత్ర చేసిన ఏ నేత ఫెయిల్ కాలేదు. 2003లో సుదీర్ఘ పాదయాత్ర చేసి అధికారంలోకి రాగలిగారు వైయస్ రాజశేఖర్ రెడ్డి. తాను సీఎం కావడమే కాదు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన ఎంపీలను గెలిపించి ఇచ్చారు. అటు తరువాత చంద్రబాబు పాదయాత్ర చేశారు అధికారంలోకి వచ్చారు.



జగన్ పాదయాత్ర చేసి మంచి విజయాన్ని దక్కించుకున్నారు. అయితే 2013లో షర్మిల పాదయాత్ర చేశారు. అన్న జగన్ జైలులో ఉండడంతో ఆయన తరుపున ఉమ్మడి రాష్ట్రంలో నడిచారు. కానీ వైసీపీని అధికారంలోకి తేలేకపోయారు.వైసీపీ నాయకులు పార్టీ నాయకత్వం పై అసంతృప్తితో ఉన్నారు. జగన్ వైఖరి నచ్చని చాలామంది సీనియర్లు రాజకీయంగా సైలెంట్ అయ్యారు. మరికొందరు కూటమి పార్టీల్లో చేరాలనుకున్నా ఆహ్వానం లేదు. మరోవైపు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటుంది. వచ్చే ఎన్నికల నాటికి మంచి స్థితిలోకి వస్తుందని విశ్లేషణలు ఉన్నాయి. అదే సమయంలో ఏపీ పై కాంగ్రెస్ హై కమాండ్ దృష్టి పెట్టింది. వైసీపీలో ఉన్న నాయకులు, క్యాడర్ అంతా కాంగ్రెస్ పార్టీ దే వారు తిరిగి పార్టీలో చేరితే పూర్వ వైభవం ఖాయం. ఇప్పుడు గానీ షర్మిల తో పాదయాత్ర చేస్తే వైసిపి క్యాడర్ చీలి పోతుందని కాంగ్రెస్ పార్టీ అంచనాకు వచ్చింది.

షర్మిల తన పాదయాత్రను మూడు విడతల్లో చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాయలసీమ, కోస్తా, ఉత్తరాంధ్రలో.. మూడు విడుదలగా పాదయాత్ర చేసి సుదీర్ఘకాలం పాటు ప్రజల్లో ఉండాలని భావిస్తున్నట్లు సమాచారం. తద్వారా తన కుటుంబంలో కలిసి వచ్చిన పాదయాత్ర సెంటిమెంట్ను.. తాను సైతం అనుసరించేలా వ్యూహం పన్నుతున్నారు. అయితే ఇప్పటికే హై కమాండ్ కు సమాచారం అందించాలని.. అటు నుంచి సానుకూల స్పందన వచ్చినట్లు సమాచారం. అన్ని సవ్యంగా జరిగితే వచ్చే ఏడాది సంక్రాంతి నాటికే పాదయాత్ర పట్టాలెక్కే అవకాశం ఉంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## ఏపీ ఆర్థిక శాఖ శ్వేతపత్రాన్ని పార్లమెంటులో ఎంపీలందరికీ ఇస్తాం

-మొదటిపేజీ తరువాయి



వ్యయం రూ.1.64 లక్షల కోట్లు కాగా... ఆదాయం రూ.145 లక్షల కోట్లు. ఈ ఏడాది రూ.19 వేల కోట్ల లోటు స్పష్టంగా ఉంది. రాష్ట్ర అప్పు 2019లో రూ.3.75 లక్షల కోట్లు ఉంటే... అది 2024 నాటికి 9.74 లక్షల కోట్లకు పెరిగింది. గడచిన ఐదేళ్లలో వృద్ధి రేటు గణనీయంగా తగ్గిపోయింది. ఏపీలో వృద్ధి రేటు 13.5 శాతం నుంచి 10.5 శాతానికి పడిపోయింది. అదే సమయంలో రాష్ట్రంలో వ్యవసాయ రంగ వృద్ధి రేటు 16 నుంచి 10 శాతానికి దిగజారింది. రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని చెప్పడానికి దిగజారిన వృద్ధి రేటే నిదర్శనం. మరోవైపు, రాష్ట్ర ద్రవ్యోల్బణం 4.5 శాతం నుంచి 6 శాతాన్ని మించిపోయింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కేంద్రం ప్రత్యేక శ్రద్ధ చూపించాలి. రెవెన్యూ లోటు, అప్పుల భారం నుంచి బయటపడేందుకు ఏపీకి చేయూతనివ్వాలి. దీర్ఘకాలిక మూలధన లాభాలపై పన్ను విషయంలో కేంద్ర పునరాలోచన చేయాలి. ఆరోగ్య, బీమా పాలసీలపై 18 శాతం జీఎస్టీని పూర్తిగా తొలగించాలి. జౌళి రంగాన్ని ఆదుకునేందుకు పత్తి దిగుమతులపై సుంకాలు తగ్గించాలి. గతంలో చెల్లించాల్సిన పన్నుల విధానాన్ని ఎత్తివేయాలి" అని లావు శ్రీకృష్ణదేవరాయలు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఇతర సభ్యులు చెప్పినట్టు, ఏపీకి కేంద్రం ప్రత్యేక నిధులు ఏమీ ఇవ్వడంలేదని ఆయన స్పష్టం చేశారు. పూర్వోదయ పథకానికి రూ.62 వేల కోట్లు కేటాయించినట్టు తెలిపారు. తీర ప్రాంతంలో పెద్ద రాష్ట్రం గనుక ఏపీకి ఎక్కువ నిధులు రావాల్సి ఉందని అన్నారు.

## 980 మందితో జగన్‌కు భద్రత అవసరమా..?

-మొదటిపేజీ తరువాయి

జరిగిన భూదోపిడిపై వినతుల వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. జగన్ బాధితులు పులివెందుల నుంచి ప్రజాదర్బార్‌కు పెద్ద సంఖ్యలో వస్తున్నారని తెలిపారు.

### జగన్ భద్రత తగ్గించలేదు..?

ఒక గ్రామ జనాభా అంత సెక్యూరిటీ జగన్ కావాలని అడుగుతున్నారని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రికి 980 మందితో భద్రత అవసరమా..? అని ప్రశ్నించారు. జగన్‌కి ఇవ్వాల్సిన భద్రతను ఇస్తున్నామని స్పష్టం చేశారు. తాము ఎక్కడ జగన్ భద్రత తగ్గించలేదని తేల్చిచెప్పారు. ప్రతిపక్ష హోదా కావాలి... భద్రత కావాలని హైకోర్టులో జగన్ పిటిషన్ వేయడం రాజకీయ లబ్ధి కోసమేనని విమర్శించారు. ప్రతిపక్ష హోదా కావాలంటే పది శాతం అసెంబ్లీలో సీట్లు ఉండాలనే విషయం జగన్‌కి తెలియదా అని ప్రశ్నించారు. అక్రమ కేసులు, వైసీపీ హయాంలో జరిగిన హత్యలపై చాలా ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. వైసీపీ పాలనలో అక్రమంగా సస్పెండ్ చేశారంటూ పలువురు పోలీసులు హోంమంత్రి అనితకు ఫిర్యాదు చేశారు.

## పార్లమెంట్ కీలక కమిటీల్లో టీడీపీ ఎంపీలకు చోటు

ఎన్డీఏ కూటమిలోకి టీడీపీ చేరడంతో ఆ పార్టీ నేతలకు కేంద్రంలో ప్రాముఖ్యత పెరిగినట్లుగా కనబడుతోంది. ఇప్పటికే ఏపీ నుంచి ముగ్గురు ఎంపీలు కేంద్ర మంత్రులుగా ఉండగా, తాజాగా, ఐదుగురు టీడీపీ ఎంపీలకు పార్లమెంట్ కు చెందిన వివిధ కీలక కమిటీల్లో చోటు దక్కింది. పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో మాగుంట శ్రీనివాసులు రెడ్డి, పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీలో వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, అంచనాల కమిటీలో పార్థసారధి, ఓబీసీ కమిటీలో జి.లక్ష్మీనారాయణ, ఎస్సీ, ఎస్టీ క?%

## విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల




విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానం ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నెల 13 వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. ఈ నెల 30న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ జరగనుంది. సెప్టెంబరు 3న కౌంటింగ్ చేపట్టనున్నారు. విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్న చెన్నుబోయిన వంశీకృష్ణ వైసీపీని వీడి, ఇటీవల పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరారు. వంశీకృష్ణపై వైసీపీ ఫిర్యాదు చేసిన నేపథ్యంలో, మండలి చైర్మన్ అనర్హత వేటు వేసిన సంగతి తెలిసిందే. దాంతో విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. వైసీపీ అభ్యర్థిగా ఇప్పటికే మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పేరును జగన్ ప్రకటించారు. కూటమి అభ్యర్థి ఎవరన్నది ఇంకా నిర్ణయం కాలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి నేతలతో చర్చించి దీనిపై ప్రకటన చేసే అవకాశాలున్నాయి.

## రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ఎందుకు విధించకూడదు

-మొదటిపేజీ తరువాయి

"రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ గాడి తప్పింది. ఏం జరుగుతుందో కూడా తెలియని పరిస్థితి రాష్ట్రంలో వచ్చింది. రౌడీయిజం పెరిగి పోయింది. దాడులు జరుగుతున్నాయి. రాష్ట్రం, దేశం దృష్టికి దాడుల అంశాన్ని తీసుకువెళ్తాను. ఏపీ హైకోర్టు, సుప్రీం కోర్టు తలుపు తడతా. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను అన్ని పక్షాల దృష్టికి తీసుకువెళ్తా" అని జగన్ వార్నింగ్ ఇచ్చారు.

## వైసీపీకి షాక్..!!

-మొదటిపేజీ తరువాయి

'డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జనసేనలో చేరికలు ప్రారంభం అయ్యాయి. ఇన్నాళ్లూ ప్రభుత్వ పనుల్లో బిజీగా ఉన్నాను. నాకు ఇష్టమైన విశాఖపట్టణం నుంచే జనసేనలోకి చేరికలు ప్రారంభం కావడం సంతోషంగా ఉంది. వైసీపీ నాకు వ్యక్తిగతంగా శత్రువు కాదు. ఇదే విషయం చాలా సార్లు చెప్పాను. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం. జనసేన పార్టీలో చేరిన వారందరికీ నా తరపున ధన్యవాదాలు. మీ సేవలను పార్టీ గుర్తిస్తుంది. అందరం కలిసి పని చేద్దాం.. ప్రజలకు సేవ చేద్దాం. భవిష్యత్‌లో విశాఖపట్టణం కార్పొరేషన్‌లో కూటమి విజయకేతనం ఎగుర వేయాలి అని' పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

### పొల్యూషన్ సమస్య

'విశాఖపట్టణంలో కాలుష్యం సమస్య చాలా ఎక్కువగా ఉంది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నా శాఖలో ఉంది. సమస్యను నా దృష్టికి తీసుకు రండి. గతంలో వంశీకృష్ణ చెప్పిన ఇష్యూకి సంబంధించి కాలుష్యంపై ఆడిట్ చేయాల్సి ఉంది. విశాఖపట్టణంలో రియల్ ఎస్టేట్ అంశాల, ఇతర సమస్యలు చాలానే ఉన్నాయి. ఆ సమస్యలు అన్నింటినీ పరిశీలించి బాధితులకు తగిన న్యాయం చేద్దాం. మీరంతా జనసేన పార్టీని నమ్మి, నాపై గౌరవంతో పార్టీలో చేరినందుకు హృదయ పూర్వకంగా స్వాగతం చెబుతున్నా అని' కార్పొరేటర్లతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# బాబు గారూ!... చేనేతను బతికించండి

## టెక్స్ టై పార్క్ వద్దు - హ్యాండ్ లూమ్ పార్క్ కావాలి

## మాస్టర్ వీవర్ అభివృద్ధి చేనేత అభివృద్ధి కాదు



**(షణ్ముఖ వెలుగు, చీరాల, ఆగస్టు 6)**

చీరాలలో జరుగుతున్న చేనేత సదస్సు చేనేత అభివృద్ధి పేరుతో జరుగుతున్న ముసుగు కార్యక్రమం మాత్రమే. నియోజకవర్గంలోని చేనేత కార్మికుల మీద ఆర్థిక, రాజకీయ పెత్తనాన్ని నిలబెట్టుకుని దోపిడీ చేస్తున్న మాస్టర్ వీవర్స్ వర్గం తాలూకు నిలిచిపోయిన 43 కోట్ల రూపాయల సరుకును( సరుకు అనగా మాస్టర్ వీవర్స్ చేతి మగ్గాల మీద కార్మికుల చేత నేయించిన చీరలు తాలూకు 43 కోట్ల రూపాయల సరుకు అని అర్థం) ఆప్కో ద్వారా కొనుగోలు చేయించి మాస్టర్ వివర్స్ కు ఆదాయం కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నమే చీరాలలో జరుగుతున్న చేనేత సదస్సు. ఈ విషయాన్ని చీరాల నియోజకవర్గంలోని చేనేత కార్మికులే కాకుండా యావత్తు రాష్ట్రంలోని చేనేత కార్మికులు ఆలోచించాల్సిన అవసరం ఉంది. నిజాయితీగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేరుగా చేనేత కార్మికులను కలిసి వాళ్ళ సాధక బాధలు వింటే చేనేత (తరువాయి 4లో...)



# త్వరలో మార్కాపురాన్ని జిల్లా, వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం

## ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 6)**

త్వరలో మార్కాపురాన్ని జిల్లా చేస్తామని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం ఆయన తన స్వగృహం వద్ద గల పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో జరిగిన భూఅక్రమాల ఫిర్యాదులను ఆగష్టు 15వ తేదీనుంచి అర్జీల రూపంలో తీసుకునే కార్యక్రమం చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. గత ఐదేళ్లు ఎన్నో భూకబ్జాలు జరిగాయని ఆరోపించారు. త్వరలో వెలిగొండ ప్రాజెక్ట్ కూడా పూర్తి (తరువాయి 4లో...)



# జిల్లా అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలి

## కలెక్టర్ తమీమ్ అన్సారియా



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 6)**

జిల్లా సమగ్ర అభివృద్ధికి అవస రమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందిం చాలని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్ని శాఖల ఉన్నతాధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు, ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు సన్న ద్ధతపై మంగళవారం ప్రకాశం భవ నంలో అన్ని శాఖల ఉన్నతాధి కారు లతో ఆమె సమీక్షా సమావేశం నిర్వ హించారు. సోమవారం అమరావతిలో జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ అక్టోబరు రెండో తేదీన రాష్ట్ర విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడంతో ఇదే క్రమంలో జిల్లా అభివృద్ధికి అవసరమైన ప్రణాళికల (జిల్లా విజన్ డాక్యుమెంట్)ను కూడా రూపొందించాలని అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని పరిస్థితులు. స్థానిక ప్రత్యేకతలను పరిగణనలోకి తీసుకుని 2047 సంతప్పరం నాటికి ప్రకాశం జిల్లా సాధించాల్సిన అభివృద్ధిని తెలియజేసేలా ఈ ప్రణాళికలు రూపొందించాలని ఆమె స్పష్టం చేశారు. ఈ క్రమంలో ముందుగా 100 రోజుల ప్రణాళికను, తరువాత ఏడాది ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. కేవలం విజన్ డాక్యుమెంట్ ప్రణాళికలను తయారు చేయడంతోనే పరిపోదని, అందుకు తగినట్లుగా అన్ని శాఖల ఉన్నతాధికారులు కూడా తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు. జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు. క్షేత్రస్థాయి సిబ్బందికి ఇస్తున్న ఆదేశాలను కూడా తనకు తెలియజేయాలని కలెక్టర్ చెప్పారు. ఇందుకు సంబంధించి జిల్లా స్థాయి అధికారుల టూర్ డైరీలను ప్రతి వారం తాను పరిశీలిస్తానని ఆమె తెలిపాడు. పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కె.పి.ఐ)కు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున జిల్లా అధికారులందరూ క్షేత్రస్థాయిలో శాఖాపరంగా జరుగుతున్న, అమ లు చేస్తున్న పనులు, పథకాలపై రెగ్యులర్గా సమీక్షిస్తూ ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మెరుగైన ఫలితాలు రాబట్టడం కోసం అవసరమైతే క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని ఆమె చెప్పారు.

### పంద్రాగస్టుకు పకడ్బందీ ఏర్పాట్లు

78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. శకటాలు, స్టాల్స్ ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు, వి.ఐ.పి. లకు ఆహ్వానం, గౌరవ ఇన్చార్జ్ మంత్రి ప్రసంగ ప్రతుల (తరువాయి 4లో...)







# డిజిపిని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 6)**

జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఏఆర్ దామోదర్ మంగళగిరి రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ద్వారకా తిరుమలరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# బాబు గారూ!...చేనేతను బతికించండి



కార్మికులకు ఏమి చేయాలో నేరుగా అర్ధమవుతుంది. చేనేతపురిలో జరుగుతుంది అనుకున్న చేనేత సదస్సు 24 గంటలసేపు దోబూచులాడి చివరకు జాంద్రపేట హైస్కూల్ కు మార్చబడింది. ఈ మార్పు వెనక మాస్టర్ వీవర్స్ మైండ్ గేమ్ ఫలితమని చేనేత కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మాస్టర్ వీవర్స్ దగ్గర ఉన్న చేనేత ఉత్పత్తులను అమ్మకాలు చేయడం ద్వారా చేనేత కార్మికులకు రోజు వారి పని కల్పిస్తారని చేనేత కార్మికులు భావించారు. కానీ ఆ పరిస్థితి చీరాల ప్రాంతంలో లేదు. కొన్ని దశాబ్దాలుగా చేనేత కార్మికులు మాస్టర్ వీవర్స్ దగ్గర పని చేస్తున్నప్పటికీ కష్ట కాలంలో ఆదుకున్నటువంటి దాఖలాలు గత 30 సంవత్సరములుగా కనిపించడం లేదు. ఎంతో నైపుణ్యంతో చేనేత కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి ప్రపంచం మెచ్చే చేనేత ఉత్పత్తులను తయారు చేస్తుంటే, వారి సంక్షేమాన్ని మరిచిన మాస్టర్ వీవర్స్ ఇతర రాష్ట్రాల నుంచి పవర్ లూమ్ చీరలను దిగుమతి చేసుకొని వాటిని చేనేత ఉత్పత్తుల పేరుతో అమ్మకాలు చేయడం తల్లి పాలు తాగి రొమ్మును గుద్దిన చందంగా ఉంది. అంటే వారి వ్యాపారాలకోసం, ఆదాయాలకోసం తల్లి లాంటి చేనేతవృత్తిని నాశనం చేయడానికి కూడా మాస్టర్ వీవర్స్ వెనుకాడరని గత చరిత్ర స్పష్టం చేసింది. చీరాల లో ఏర్పాటు చేయాల్సింది టెక్స్ టై పార్క్ కాదు, హ్యాండ్ లూమ్ పార్క్ ఏర్పాటు వాళ్ళ చేనేత కార్మికులకు పని భరోసా, చేనేత పరిశ్రమ భరోసా ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నది. టెక్స్ టై పార్క్ ఏర్పాటు చేస్తే, మాస్టర్ వీవర్ అభివృద్ధి మాత్రమె జరుగుతుంది. అందువల్ల చేనేత కార్మికులు, పరిశ్రమ అభివృద్ధి కాదు. గతంలో చేనేత కార్మికులకు నెలకు 26 నుండి 27 రోజులుగా ఉన్న పని దినాలు నేడు 12 నుండి 15 రోజులకు పరిమితం చేసిన మాస్టర్ వీవర్స్ చేనేత కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు. అంటే దాదాపు నెలకి 10 నుండి 12 రోజులు పని దినాలను చేనేత కార్మికులు కోల్పోతున్నారు. చేనేత కార్మికుల యొక్క సంక్షేమాన్ని మరిచి స్వలాభము, సొంత వ్యాపారాల మీద దృష్టిపెట్టిన మాస్టర్ వీవర్స్ భవిష్యత్తులో కూడా చేనేత కార్మికులకు ఏవిధంగా పని కల్పిస్తారనే భరోసాని నేటికీ ఇవ్వలేకపోతున్నారు. అందువల్ల ప్రభుత్వమే బాధ్యత తీసుకొని చేనేత కార్మికులకు రోజువారి పనిని కల్పించడం కోసం చీరాల ప్రాంతంలో ఉత్పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చేనేత కార్మికులు, చేనేత పరిశ్రమను కాపాడాలని కార్మికులు కోరుతున్నారు. చేనేత పరిశ్రమను ప్రభుత్వమే బతికించాలి

**రాష్ట్ర చేనేత జన సమాఖ్య అధ్యక్షులు దేవన వీర నాగేశ్వరరావు**



రాష్ట్ర ప్రభుత్వం చేనేత ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసి, చేనేత కార్మికులకు వేతనాలు కల్పించి ఉపాధి కల్పించాలి. చేనేత ముసుగులో పవర్ లూమ్ ఉత్పత్తులను విక్రయిస్తున్న వ్యాపారస్తులపై క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలి. చేనేత కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి. ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికులకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి.

## త్వరలో మార్కాపురాన్ని జిల్లా, వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం

చేసి తీరుతామన్నారు. వైసీపీ మాటలు నమ్మవద్దన్నారు. కూటమి ప్రోత్సాహం ఏర్పడి దాదాపు రెండేళ్లు మాత్రమే అయిందన్నారు. వైసీపీ కార్యకర్తలపై టిడిపి కార్యకర్తలు దాడులు చేస్తున్నారని దుష్ప్రచారం చేయటం మానుకోవాలని విమర్శించారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కలెక్టర్లు మంత్రులతో సమావేశమై రాష్ట్రంలో శాంతి భద్రతలను చూడాలని ఆదేశించారు. వైసీపీ ప్రభుత్వం గడిచిన 2019 నుంచి 2024 వరకు రాష్ట్ర ఖజానాను మొత్తం కాజేసి రాష్ట్రాన్ని అప్పులు మాయం చేశారని ధ్వజమెత్తారు. మార్కాపురంలో అనేక భూ బకారసుల నుంచి అనక్రమైన భూములను, ఇతర కేసులు అన్ని వెలుగు తీసి ప్రజలకు తగున న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రియతమ నాయకులు నారా చంద్రబాబు నాయుడు ప్రెస్ పెట్టిన అన్ని పథకాలు అమలు చేసి తీరుస్తామని అన్నారు. మార్కాపురం నియోజక వర్గానికి కావలసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ రామాంజనేయులురెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీనివాసులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టి5 కాలువను చిన్నకండ్లేరు వరకు పొడిగించాలి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఆగస్టు 6)

టీ5 కాలువను చిన్నకండ్లేరు వరకు పొడిగించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ మండల సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే పశ్చిమ ప్రాంత ప్రజలకు తాగు, సాగునీరు అందుతుందని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు గత పాలకుల నిర్లక్ష్యం వలన నత్తనడక నడుస్తుంది నూతనంగా ఏర్పడిన టిడిపి ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి, మార్కాపురం జిల్లా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో ఎన్నో సంవత్సరాల నుంచి అపరిశుభ్రతంగా ఉన్న గంజివారిపల్లి కోటగట్ల రిజర్వాయర్ ను పార్కులేశ్వర్ ట్యాంకుగా అభివృద్ధి పరచాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మౌలిక సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో 2 జడ్పిటిసిలు, 10 ఎంపిటిసిలు, 30 వార్డులకు పోటీ చేయాలని సమావేశంలో తీర్మానించారు. పార్టీని బలోపేతం చేయడానికి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజా సమస్యలు తీసుకొని పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.వి.కృష్ణ గౌడ్, నక్కా తిరుపతయ్య, వై వెంకట శివయ్య, త్రిపురాంతకం మండల కార్యదర్శి రామయ్య, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సాంబయ్య, ప్రసాదు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలి





తయారీపై ఇప్పటి నుంచే దృష్టి పెట్టాలని ఆమె చెప్పారు. పండుగ వాతావరణంలో ఈ వేడుకలు నిర్వహించేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, వీక్షకులకు తాగునీరు, స్నాక్స్, అవసరమైన మరుగుదొడ్ల సదుపాయాలు కల్పించాలన్నారు. వర్షం పడినా ఈ వేడుకలకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

**సమన్వయ సమావేశాలతో సన్నద్ధం**

తుఫానులు, ఎలాంటి ప్రకృతి విపత్తులు ఎదురైనా సమర్ధంగా ఎదుర్కొనేలా అవపరమైన చర్యలపై ఇప్పటి నుంచే దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని తుఫాను షెల్టర్ల స్థితిగతులపై ఈ సందర్భంగా ఆమె ఆరాతీశారు. మరమ్మతులకు అవసరమైన అంచనాలను రూపొందించాలని చెప్పారు. సహాయక చర్యలసమయంలో వినియోగిం చుకునే మౌలిక సదుపాయాలను అభివృద్ధి పరచాలని ఆమె ఆదేశించారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టం చేశారు. విపత్తులను దీటుగా ఎదుర్కొనేందుకు మండల స్థాయిలోనే సంబంధిత శాఖలు సమన్వయ సమావేశాలు నిర్వహించి, సమస్యలు ఏమైనా ఉంటే జిల్లా స్థాయికి తీసుకురావాలని ఆమె చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డిఆర్వో విశ్వేశ్వరరావు, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడమే ప్రధాన లక్ష్యం

### ఘనంగా జిల్లాలో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 6)

విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆదేశాల మేరకు జిల్లాలో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి రామారావు అన్నారు. భారత ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఆజాదికా అమృత్ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక దర్గామిట్టలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దేశ స్వాతంత్ర్య సమరయోధుల జీవిత విశేషాలు, జాతీయ జెండా చరిత్ర, తెలిపే ఫొటో ఎగ్జిబిషన్‌ను సమాచార శాఖ,విద్యాశాఖ సంయుక్తం గా ఏర్పాటు చేశారు. విద్యార్థులో దేశభక్తిని, స్ఫూర్తిని నింపేలా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌కు విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించింది. విద్యార్థులందరూ ఆసక్తిగా తిలకించి పలు విషయాలు తెలుసుకున్నారు. త్రివర్ణ పతాకం చరిత్ర, ఔన్నత్యం, దేశం కోసం ప్రాణాలు విడిచిన సమరయోధుల జీవితచరిత్రను విద్యార్థులకు అర్థమయ్యేలా ఫొటోలతో ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డిఈఓ రామారావు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమాచార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ ఎగ్జిబిషన్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా వుందన్నారు. జాతీయ పతాకం రూపకల్పన విశేషాలు, జాతీయ నాయకుల గురించి విద్యార్థులు ఆసక్తిగా తెలుసుకున్నారు. సుమారు వెయ్యిమంది విద్యార్థులు,ఉపాధ్యాయులు ఈ ఎగ్జిబిషన్‌ను తిలకించినట్లు డిఇవో తెలిపారు. పిఐబి క్షేత్ర ప్రచార అధికారి నాగసాయిసూరి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలోని ఘట్టాలను, జాతీయ జెండా ఏవిధంగా రూపుదిద్దుకుంది? పరిణామక్రమం వంటి అనేక విషయాలను విద్యార్థులకు సూక్ష్మంగా అర్థమయ్యేలా ఈ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా సమాచార పౌర సంబంధాల డిప్యూటీ డైరెక్టర్ కె సదారావు మాట్లాడుతూ హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు, ఎగ్జిబిషన్లు, వ్యాసరచన పోటీలు వంటి దేశభక్తి ప్రేరేపించే కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలిచ్చారని, ఆ మేరకు దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల జీవిత విశేషాలు తెలిపే ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పిల్లలకు ఎంతో విజ్ఞానవంతంగా, దేశభక్తి పెంపొందేలా ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఈఓ ప్రసన్న లక్ష్మి, హైస్కూల్ హెచ్ఎం పివి కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.






## పలువురికి నివాళులర్పించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, ఆగస్టు 6)

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మంగళవారం ఉదయం పలువురికి నివాళులర్పించారు. కంభం మండలం కందులాపురం గ్రామంలో స్వర్గస్తులైన పెద్దిరెడ్డి అల్లూరిరెడ్డి భౌతిక కాయానికి, బెస్తవారిట మండలం, గొట్టంమిల్లు గ్రామంలో స్వర్గస్తులైన గొట్టం కాశయ్య , గొట్టం నాగరాజు భౌతికకాయాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారితో పాటు స్థానిక నాయకులు నివాళులు అర్పించారు.

## కార్యకర్తలతో వైసీపీ నెల్లూరు రూరల్ ఇన్‌చార్జి ఆదాల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 6)

పదవులు, అధికారం ఉంటేనే కాదు, పదవి, అధికారం లేకున్నా కూడా నమ్మకమే అధికారంగా విశ్వసించి ఆ నాయకుడు వెంట నడిచేందుకు వెనుకడుగు వేయని కార్యకర్తలు, నాయకులే ఆయన బలం. ఆదాల ప్రభాకర్ రెడ్డి అంటేనే ఒక నమ్మకం అదే కార్యకర్తలకు కొండంత భరోసా. పార్టీ కార్యకర్తలు, నాయకులతో కళకళలాడుతున్న నెల్లూరు రూరల్ వైసీపీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యాలయం. నాయకులు, కార్యకర్తలతో మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి మమేకమయ్యారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 6)



నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 17వ డివిజన్, పార్థసారథి నగర్‌లో సుమారు 10 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రజల భాగస్వామ్యంతో పారిశుధ్యం మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానిక నాయకులకు రూరల్ ఎమ్మెల్యే



కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సూచించారు. రామ్మూర్తి నగర్ అభివృద్ధి కమిటీ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అన్నిటికి కూడా ఆదర్శం కావాలని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తెలిపారు. పార్థసారథి నగర్ వేగవంతంగా విస్తరిస్తోంది. ఇక్కడ మంచి నీటి సమస్యల దగ్గర నుంచి అన్ని సమస్యలను కూడా అతిత్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఊటుకూరు దత్తాత్రేయ, ఊటుకూరు లక్ష్మయ్య, పంత్రంగి అజయ్, ఊటుకూరు ముద్దు కృష్ణ, చిన్నా రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఉప్పాల్లా వెంకటేశ్వర్లు, గుంజి శ్రీనివాసులు, చెంచురామయ్య, బట్టా గిరిధర్, టిప్పు, వాళ్లం విజయ్, రాపూరు శివ ప్రసాద్, నెల్లూరు బుజ్జమ్మ, వినయ్, వల్లెపు బాబు, ప్రశాంతి, జితేంద్ర, మస్తానయ్య, సుధీర్, సురేష్, రవీంద్ర, చాంద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రమైన నగరంగా ఉంచాలి

## ఒంగోలు నగర కమిషనర్ జస్వంత్ కుమార్





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 6)**

నగరంలో జరుగుతున్న పారిశుధ్య పనులను నగర కమిషనర్ జస్వంత్ కుమార్ మంగళవారం పర్యవేక్షించారు. ఉదయం 5 గంటలకు 1వ డివిజన్ మాస్టర్ ఆఫీస్ ను సందర్శించి పారిశుధ్య కార్మికుల మస్టర్‌ను తనిఖీ చేసి, శానిటరీ ఇన్స్పెక్టర్, శానిటరీ మేస్త్రి, వార్డ్ శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు, పారిశుధ్య కార్మికులు ప్రతి రోజు మస్టర్‌కు తప్పని సరిగా హాజరు కావాలని, పారిశుధ్య కార్మికులు రోడ్లు, కాలువలను శుభ్రము చేయుట, పారిశుధ్య పనులలో విధిగా పాల్గొనే విధముగా పర్యవేక్షించాలని నగర పాలకసంస్థ శానిటేషన్ అధికారులకు తెలిపారు. పారిశుధ్య కార్మికులు పని వేళలో తప్పని సరిగా ఆప్రాన్స్, గ్లోవ్స్ ధరించాలని తెలిపారు. అనంతరం నగరంలోని లంబాడీ డొంక, కర్నూల్ రోడ్, గుంటూరు రోడ్, సుజాత నగర్, చెన్నకేశవ లేఔట్, ముంగమూరు డొంక ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులు నిర్వహించిన పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. వర్షా కాలం దృష్ట్యా నీరు నిలబడి వ్యాధుల బారిన పడే అవకాశమున్నందున కాలువలలో సిల్టును తొలిగించి మురుగు నీరు నిలబడకుండా చూడాలని, రోడ్లపై ఎలాంటి చెత్త లేకుండా, పారిశుధ్యంలో ఎలాంటి నిర్లక్ష్యం చూపకుండా పరిశుభ్రమైన నగరంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందికి తగిన సూచనలు చేశారు. నగరంలో పారిశుధ్యానికి సంబంధించి ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన యడల సంబంధిత సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా పారిశుధ్య పనులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

# ఆశా వర్కర్లకు పని భద్రత కల్పించాలి ఏఐటీయూసీ




**(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, ఆగస్టు 6)**

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలంలోని చిన్నపాండూరు. వరదయ్యపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రల వద్ద ఆశా వర్కర్ల యూనియన్ ఏఐటీయూసీ జిల్లా నాయకులు వాణి చంద్రయ్య ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల కోర్కెల సాధన దినం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పని భారం తగ్గించాలని ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత ఆరోగ్యం ప్రజల ఆరోగ్యం కాపాడే విషయంలో ఆరుగాలం కష్టించి పనిచేస్తున్న ప్రభుత్వాలు మమ్మల్ని గుర్తించకుండా స్కీం వర్కర్ల పేరుతో మా కష్టాలను దోసుకుంటున్నారని వాపోయారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న గర్భవతుల ఆరోగ్యాన్ని పరిరక్షించడంలోనూ గ్రామీణ ప్రాంతాలలో ప్రభలే కలరా, ఫైలేరియా, క్షయ మలేరియా, టైఫాయిడ్ లాంటి అనేక రోగాలను గుర్తించడంలో ఆశా వర్కర్లకు ఆధారపడి ఉందని అలాగే గ్రామాలలో జరిగే ప్రతి సర్వే. లెక్కలు మేమే సమర్పించాలని, సమాజంలో అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంలోనూ ఆశ వర్కర్లు ముందుంటున్నారని అయితే వీరికి పని భద్రత లేకుండా ధరలకు అనుగుణంగా జీతాలు పెంచకుండా ప్రభుత్వాలు పెడుతున్న సంక్షేమ పథకాలు ఆశా వర్కర్లకు కల్పించకుండా అన్యాయం చేస్తున్నారని, ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం మా కోరికలను నెరవేర్చాలని లేకుంటే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వాణిచంద్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నపాండూరు వరదయ్యపాలెం ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# సీఎం, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలను అందజేసిన టిడిపి నాయకుడు అబ్బు ఓబయ్య



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 6)**

గిద్దలూరు పట్టణంలోని 19, 20 వార్డుల సచివాలయాల, వ్యవసాయ మార్కెట్ యార్డుకు మంగళవారం టిడిపి నాయకుడు అబ్బు ఓబయ్య ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి చిత్రపటాలను బహూకరించారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాల మేరకు సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి చిత్రపటాలను ఏర్పాటు చేయాలని టిడిపి నాయకులు అబ్బు ఓబయ్య అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలి

## రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి





**(షణ్ముక వెలుగు, నెల్లూరు, ఆగస్టు 6)**

రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి జిల్లాలో రైతాంగ సమస్యల పై కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమానికి పిలుపునిచ్చారు. రాష్ట్ర పార్టీ ఆదేశాలు మేరకు నెల్లూరు జిల్లా అధ్యక్షులు వినయ్ నారాయణ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లాలో వ్యవసాయ రంగానికి మండలానికి ఒక ధాన్యం గోదాము, ధాన్యం ఆరబోసుకునే కళ్ళాలు, డ్రయ్యర్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, రైతుల వ్యవసాయానికి సబ్సిడిపై ట్రాక్టర్లు, స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టలు వంటి పరికరాలు, జింక్ – బోరాన్ వంటి సూక్ష్మ పోషకాలు అందించాలని, గత ప్రభుత్వ హయాంలో మచాంగ్ తుఫాను దాటికి నెల్లూరు జిల్లాలోని పలు మండలాలలో వ్యవసాయం దెబ్బతిని రైతులు జీవనోపాధి కోల్పోవడమే కాకుండా రైతులు నష్టాలను చవిచూసారన్నారు. అందుకు గత ప్రభుత్వం నిమ్మకు నీరెట్టినట్టు వ్యవహరించి రైతులను మోసం చేయడం జరిగింది. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకొని కష్టాలను తీర్చాలని, జిల్లాలో సోమశిల జలాశయం, కనిగిరి రిజర్వాయర్ ఆప్రాన్లు దెబ్బతిని రివిట్మెంట్లు ధ్వంసం మయ్యాయి దీనికారణంగా ఎన్నో ఏళ్లు పేరుగాంచిన రిజర్వాయర్ కూలిపోయే పరిస్థితికి చేరుకుంది ఈ రిజర్వాయర్ మరమత్తులు చేసి రిజర్వాయర్ నుంచి సరఫరా అయ్యే సాగునీటితో రైతులు తమ వ్యసాయానికి ఉపయోగించుకునే విధంగా నీటి సరఫరా కల్పించాలని, ప్రభుత్వం రైతులకు అందించే రాయతీలను, భీమా పథకాలను రైతు ఇబ్బందులలో ఉన్నప్పుడు సమయానికి అందించి ఆదుకునే విధంగా రైతులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేరువయ్యి రైతుల కష్టాలను తీర్చాలని నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీఆర్వో లవన్నకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ బిజెపి కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వేమారెడ్డి సూరేంద్రనాథ్ రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంచర్ల మురళి నాయుడు, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చేవూరు వినయ్ నారాయణ, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి హర్ష వర్ధన్, బిజెపి కిసాన్ మోర్చా డ్రైనేజ్ సెల్ రాష్ట్ర కన్వీనర్ హనుమారెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ అనిత, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సాయి శ్రీనివాస్, బోర్రు అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా అభివృద్ధి పనులు








**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 6)**

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 20వ డివిజన్, న్యూ కావేరి అవెన్యూలో షుమారు 10 లక్షల రూపాయల నిధులతో కల్వర్టు పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. 20వ డివిజన్‌లో కరెంటు సమస్యలపై అధ్యయనం చేసి, కరెంటు సమస్యలు లేకుండా చేస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. 20వ డివిజన్ అభివృద్ధికి మరో 2 నెలల్లో 40 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వాడవాడలా అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేగా నా లక్ష్యం ఒక్కటే. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడమేనని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కంటే సాయి బాబా, స్థానిక కార్పొరేటర్ చేజర్ల మహేష్, టీడీపీ నాయకులు దారా మల్లి, షేక్ ఖాదర్ బాషా, పోతురాజు రవి, దిలీప్ రెడ్డి,ఎం. శ్రీనివాసులు, పి.డేవిడ్ రాజా, దామోదర్ (పిచిరెడ్డి), రవీంద్రరెడ్డి, మురళిరెడ్డి, నారాయణ, కిష్టయ్య, రత్నయ్య, వెంకటేష్, నవీన్, బాల సిద్దయ్య, చేజర్ల కవిత, పద్మజ యాదవ్, అల్లం లక్ష్మి, శాంతి, ఎంసి సుబ్రహ్మణ్యం, జి డేవిడ్, దాసు, చికవోలు శ్రీనివాసులు, మధుసూధనరావు, తదితరులు పాల్గొన్నారు.

# చుండూరు మృతుల నివాళి గీతం ఆవిష్కరణ

## ప్రజాగాయకుడు శరత్ బాబును అభినందించిన ప్రజాసంఘ నాయకులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 6)**

1991 ఆగస్టు 6న గుంటూరు జిల్లా చుండూరులో అగ్ర వర్ణాల దాడిలో మృతి చెందిన 8మంది చుండూరు మృతులను స్మరించుకుంటూ దిక్కర కవి కలేకూరి ప్రసాదు రాసిన కుమిలిపోయిన నలిగిపోయిన చుండూరు గుండెల గాయం అనేపాటను ప్రజాగాయకుడు



నూకతోటి శరత్ బాబు సంగీతంతో పాటను రికార్డ్ చేయగా అంబేద్కర్ భవనంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు విజయేంద్ర బహుజన్, బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుపర్రె వెంకటరావులు మాట్లాడుతూ చుండూరు గ్రామంలో ఎనిమిది మందిని దారుణంగా హత్య చేసిన ఘటన యావత్ భారతదేశాన్ని కదిలించిందని అన్నారు. అనే పద్యంలోఅప్పటి ఉద్యమాన్ని ధిక్కార కవి కలేకూరి ప్రసాద్ రాసిన కుమిలి పోయిన నలిగిపోయిన పాట ఊపిరి పోసిందని అన్నారు. ఆ పాటను మళ్ళీ సంగీతంతో ప్రజా గాయకుడు నూకతోటి శరత్ బాబు పాడి రికార్డ్ చేయటం అభినందించదగ్గ విషయమని అన్నారు. రానున్న రోజుల్లో కళాకారులు దళిత ప్రజా ఉద్యమాలకు ముందుండి పనిచేయాలని పేర్కొన్నారు. ఈ పాటకు సంగీతం వేస్లి, ఎడిటింగ్ షాన్, కోరస్ కట్టెడ నాగరాజు, అంజిలు సహకరించారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కరవది సుబ్బారావు, బహుజన కెరటాల ప్రతినిధి చప్పిడి కోటేశ్వరరావు, బిటిఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పారా బత్తిన జాల రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆదాలతో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి భేటీ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 6)**

నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీమంత్రి ఆదాల ప్రభాకర్ రెడ్డితో మంగళవారం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. నెల్లూరు నగరంలోని ఆదాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం సాయంత్రం మాజీ మంత్రి ఆదాల ప్రభాకర్ రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు అగ్రనాయకులు పలుఅంశాల పైన సుదీర్ఘంగా చర్చించారు.

# తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానం




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 6)**

తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానం అని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్ అన్నారు. తల్లిపాల వారోత్సవ వేడుకలలో భాగంగా మంగళవారం కనిగిరి మున్సిపాలిటీ పరోధిలోని టకారిపాలెం అంగన్వాడీ సెంటర్ నందు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తల్లి పలు యొక్క ప్రాముఖ్యత పై బాలింతలకు, గర్భిణీలకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ మల్లేశ్వరి హాజరై తల్లి పాల ప్రాముఖ్య తను తెలియజేశారు. తల్లి పాలు బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుందన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు ఇవ్వాలని చెప్పారు. ఆరు నెలల పాటు తల్లి పాలు మాత్రమే బిడ్డకు ఇవ్వాలన్నారు. గుడ్ హెల్ప్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తల్లి పాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయి. తాజాగా, శుభ్రంగా, సురక్షితంగా ఉంటాయని, ఇది చెవి ఇన్ఫెక్షన్ల వంటి ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుందని, ఇది సులభంగా జీర్ణమవుతుందన్నారు. మలబద్ధకం, అతిసారం లేదా కడుపు నొప్పి ఉండదని అన్నారు. తల్లిపాలు అండాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, బోలు ఎముకల వ్యాధి మొదలైన వాటి ప్రమాదాన్ని తగ్గిస్తుందని అన్నారు. తల్లి పాలలో యాంటీబాడీలు ఉన్నాయని, ఇవి మీ బిడ్డను అనేక అనారోగ్యాల నుండి రక్షించడంలో సహాయపడతాయని తెలిపారు. యాంటీబాడీస్ అనేది శరీరంలో ఇన్ఫెక్షన్‌తో పోరాడే కణాలని తల్లిపాలు తాగని పిల్లల కంటే తల్లిపాలు తాగే పిల్లలకు ఆరోగ్య సమస్యలు తక్కువగా ఉంటాయని తెలిపారు. తల్లిపాలు తాగే పిల్లలకు చెవి, ఊపిరితిత్తులు లేదా మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లు అంతగా ఉండవని అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ సూపర్‌వైజర్ ధనలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, పద్మ, షాషీద్ బేగం, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

# టెలిఫోన్ రంగ ఉత్పత్తుల పెంపు పై పార్లమెంటులో ఎంపి మాగుంట ప్రశ్న

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 6)**



దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో టెలిఫోన్ రంగంలో ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక పథకం క్రింద టెలిఫోన్, నెట్ వర్క్ ఉత్పాదక సామర్థ్యత పెంపుకు రాయితీలు పొందుటకు దరఖాస్తు చేసిన సూక్ష్మ, చిన్న , మధ్యతరహా సంస్థలు సంఖ్య, ఆమోదం పొందినవి, విడుదల చేసిన నిధులు, ఉత్పత్తులు, తయారీ, మరియు ఎగుమతుల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన ప్రశ్నకు కేంద్ర సమాచార, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయక మంత్రి, డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ సమాధానమిస్తూ దేశంలో టెలిఫోన్ రంగంలో ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక పథకం కింద టెలిఫోన్, నెట్ వర్క్ ఉత్పాదక సామర్థ్యత పెంపుకు రాయితీలు పొందుటకు 28 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు రాయితీలు పొందాయని, అందులో డిల్లీలో 14, కర్నాటకలో 4, హర్యానాలో 2, మహారాష్ట్రలో 2, గోవాలో 1, గుజరాత్ లో 1, హిమాచల్ ప్రదేశ్ లో 1, కేరళలో 1, తెలంగాణలో 1, వెస్ట్ బెంగాల్‌లో 1 రిజిస్టర్డ్ ఆఫీసులు వున్నాయని, దేశం మొత్తంలో మరి 42 దరఖాస్తులు ఆమోదిం చబడగా ఆంధ్రప్రదేశ్ సంబంధించి ఏమీ లేవని తెలిపారు. ఈ పథకం కింద రూ.11,244 కోట్లు నిధులు కేటాయించబడగా, రూ.332 కోట్లు నిధులు విడుదలచేయడం జరిగిందని మరియు 31-05-2024 నాటికి రూ.304 కోట్లు పెట్టుబడితో రూ.3,469 కోట్లు అమ్మకాలు జరిగాయని తెలిపారు. ఈ పథక లబ్ధిదారులకు పోటీతత్త్వం, ఎగుమతి సామర్థ్యం పెంపుదలకు డిజైన్ తయారీ క్రింద ఒక శాతం అధిక ప్రోత్సాహంతో పాటు అదనపు ఉత్పత్తులకు అనుమతి కూడా కల్పించబడిందని కేంద్ర మంత్రి తెలిపారు.

# విచారణ సమయంలో సరైన రికార్డులు చూపని ఫిర్యాది

## సాక్ష్యాలు సమర్పించేందుకు రెండు రోజులు సమయం కోరిన ఫిర్యాది
## మానవతా దృష్టితో తదుపరి విచారణ రెండు రోజులు వాయిదా

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 6)

ఎవరు చేసుకున్న పాపం వారే అనుభవిస్తారు అన్న సామెతకు అద్దం పడుతుంది ప్రకాశం జిల్లా సింగరాయకొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో చోటు చేసుకున్న ఘటన. గ్రామ పంచాయతీ పరిధిలో కేంద్ర ప్రభుత్వ నిధులు కోట్లల్లో వెచ్చించి, గ్రామ పంచాయితీ అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు దానిలో లక్షల్లో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయితీ అధికారికి ఫిర్యాదులు అందాయి. జన సైనికులు, బాలయోగి నగర్ బాధితులు అవినీతి అక్రమాలపై చేపట్టిన ఉద్యమంలో భాగంగా డిఎల్‌పిఓలు ఇద్దరు విచారణ చేసి సమర్పించిన నివేదిక పై జాయింట్ కలెక్టర్ జిల్లా పంచాయితీ అధికారిని మరోమారు విచారణకి ఆదేశించారు. వివిధ కారణాలతో డిపిఓ తదుపరి విచారణ తేదీ ప్రకటించి ఆమె సమక్షంలో వివాదాస్పద గుమాస్తా గదికి గుమాస్తా, సర్పంచ్ వేసిన రెండు తాళాలు పగల గొట్టి రికార్డు పంచనామా ద్వారా స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో జన సైనికులు, బాలయోగి నగర్ బాధితులు తిరిగి జాయింట్ కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. ఈ దశలో మహిళా గుమాస్తా శైలజ మాత్రం తనకి న్యాయం చెయ్యాలని ఒంటరి మహిళా ఉద్యోగి పై వేధింపులు, నిధుల దుర్వినియోగం పై తనని అప్రదిష్టపాలు చేసేందుకు కుట్ర జరుగుతుందని వెంటనే తన సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక విచారణ చేపట్టి న్యాయం చేయాలని మాజీ జూనియర్ అసిస్టెంట్ శైలజ కోరింది. ఆమె కోరిక మేరకు జిల్లా పంచాయితీ అధికారి ప్రత్యేకంగా గతంలో విచారణ చేసి నివేదిక సమర్పించిన కనిగిరి డిఎల్‌పిఓ శోభన్ బాబుని విచారణ అధికారిగా నియమిస్తూ వెంటనే నివేదిక పంపాలని ఆదేశించారు. దీంతో కనిగిరి డిఎల్‌పిఓ శోభన్ బాబు మాజీ కార్యదర్శులు రామ మోహన్, శరత్ బాబు, ఫిర్యాది శైలజలకు నోటీసులు ఇచ్చారు. మంగళవారం చేపట్టిన విచారణ సందర్భంగా మాజీ కార్యదర్శుల పై వచ్చిన ఆరోపణల విచారణ సమయంలో న్యాయం కోరిన మాజీ జూనియర్ అసిస్టెంట్ టి శైలజ విచారణకు హాజరై తన వాదన వినిపించారు. ఆమె పై గతంలో ఒంగోలు డిఎల్‌పిఓ, కనిగిరి డిఎల్‌పీవోలు జరిపిన విచారణ రిపోర్ట్ ఆధారంగా మాజీ జూనియర్ అసిస్టెంట్ తన వాదన వినిపించారు. విచారణ సమయంలో తన వాదనను బలపరిచే ఎటువంటి ఆధారాలు సమర్పించకపోగా



ఆధారాలు సమర్పించేందుకు మరో రెండు రోజులు సమయం కావాలని కోరడంతో విచారణను తాత్కాలికంగా మరో రెండు రోజుల పాటు వాయిదా వేసినట్లు విచారణ అధికారి శోభన్‌బాబు మీడియాకి వివరించారు. గ్రామ పంచాయతీ పరిధిలో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలు, ఆరోపణల నేపథ్యంలో సర్పంచ్ వైపు నుంచి తగిన వివరణ సమర్పించాలని జిల్లా పంచాయితీ అధికారి ఆదేశించిన సమాచారం ప్రాధాన్యత సంతరించుకుంది.

అక్రమాలు, అవకతవకలకి సంబంధించిన విషయాలపై తమ వైపు వాదన జిల్లా అధికారులకు సమర్పించేందుకు సర్పంచ్ చర్యలు చేపట్టినట్లు తెలుస్తుంది. కార్య నిర్వాహక సిబ్బంది భాధ్యతల నిర్వహణ విషయంలో చోటు చేసుకున్న సమన్వయ లోపం, బాధ్యతా రహిత్యం కారణంగా గ్రామ పంచాయితీ అప్రదిష్టపాలయింది అని సర్పంచ్ విచారణ అధికారి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలుస్తోంది. సర్పంచ్ తమ వైపు నుండి పలు వివరణలు విచారణ అధికారి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలుస్తోంది. గ్రామ పంచాయితీలో ఏమి జరుగుతుంది అనేది ఎవరికి అంతు చిక్కకుండా ఉంది.

ఇద్దరు డిఎల్‌పిఓలు జరిపిన విచారణ సమయంలో అందుబాటులో లేని ఆధారాలు ఈ విచారణ సమయంలో ఏవిధంగా అందుబాటులోకి వస్తాయని భావిస్తున్నారో, పంచనామా చేసి రికార్డులో నమోదు చేసిన రికార్డు కాకుండా మరో రికార్డు ఏ విధంగా వస్తుంది? ఎంతకాలానికి గ్రామ పంచాయితీకి ఈ సమస్య పరిష్కారం లభిస్తుందో అర్ధం కాకుండా ఉంది. ఇక సింగరాయకొండ మేజర్ గ్రామ పంచాయితీకి పీలేరు తరహా చికిత్స తప్పదేమో మరి వేచి చూడాల్సిందే.

# వేరుశనగ రైతులకు సమగ్ర పోషకాల, సమగ్ర సస్యరక్షణ యాజమాన్యం పై శిక్షణ





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 6)

కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరు సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డాక్టర్ జి ప్రసాద్ బాబు, కందుకూరు వ్యవసాయ సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు అనసూయ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అలగాయపాలెం, టెంకాయచెట్ల పాలెం గ్రామ వేరుశనగ రైతులకు జాతీయ ఆహార బద్రత మిషన్ క్రింద సామూహిక ప్రధమ శ్రేణి ప్రదర్శనా క్షేత్రాల నిర్వహణలో భాగంగా సమగ్ర పోషకాల యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణపై శిక్షణా కార్యక్రమాన్ని , రోగనిర్ధారణ సందర్శనలను చేపట్టడం జరిగింది. సీనియర్ శాస్త్రవేత్త మాట్లాడుతూ వేరుశనగ ప్రస్తుతం పూత మైర్యా వూడలు దిగే దశలో వుందని ఈ దశలో అందరూ రైతులు ఎకరాకు 200 కిలోల జిప్సం ఎరువును చల్లుకొని భూమిలో కలుపుకోవడం ద్వారా వూడలకు కావలసిన కాల్షియం, నూనె పెరగడానికి కావలసిన సల్ఫర్ అందుబాటులోకి వచ్చి అధిక కాయ దిగుబడి తీసుకోవచ్చని తెలిపారు. అలాగే రైతులతో కలసి పొలాలను సందర్శించడం జరిగింది. ఇందులో ప్రస్తుతం కాండం కుళ్ళు తెగులు, మచ్చ తెగులు గమనిచడం జరిగింది. కాండం కుళ్ళు తెగులు నివారణకు ట్రైకోడెర్మ విరిడే మరియు సూడోమోనాస్ జీవ శిలీంద్ర నాసినులను ఎకరాకు 2 కిలోల చొప్పున 100 కిలోల పేడ ఎరువులో కలుపుకొని 15 రోజులు మగ్గబెట్టి పొలంలో సమానంగా ఆఖరు డుక్కీలో వేసుకోవా లని తెలిపారు. అలాగే మచ్చ తెగుళ్ళ నివారణకు ఎకారాకు హెక్సాకొనజోల్ 400 మీ.లీ. లేదా టేబుకొనజోల్ మందును ఎకారాకు 200 మీ.లీ. 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. అలాగే బంతి పంటలో వేరుకుళ్ళు తెగులు గమనిచడం జరిగిందని దీని నివారణకు లీటరు నీటికి కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు కలుపుకొని మొక్క మొదళ్ళలో పోసుకోవాలని సూచించారు. ఏడిఏ అనసూయ మాట్లాడుతూ అందరూ ఈ-పంట నమోదు చేపిచ్చుకోవాలని తెలిపారు. అలాగే ప్రస్తుతం దొరికే వేపకాయలతో వేప కషాయం తయారీ విధానం పై విధాన ప్రదర్శన నిర్వహించి వాడే విధానాన్ని మరియు ప్రకృతి వ్యవసాయం లో చీడపీడల నివారణ మార్గాలను రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమలో శాస్త్రవేత్తలు డా.వెంకటేష్, డా.జ్యోతి, మాయాంక్, ఉలవపాడు మండల వ్యవసాయ అధికారిని తిరుమల జ్యోతి, రైతు సేవా కేంద్రం వీఏఏ వంశీ, రైతులు, రైతు మహిళలు, ఏపీ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కృష్ణారెడ్డి, డాక్టర్ జి ప్రసాద్ బాబు, హెడ్ కె వి కె కందుకూరు వ్యవసాయ సంచాలకులు పి. అనసూయ పాల్గొన్నారు.

# ఆదాలకు భారీగా యువకుల మద్దతు

## భారీగా యువకులు ఆదాల వెంట నడిచేందుకు సంచల నిర్ణయం
## మహిళా నాయకురాలు కల్లూరు లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో యువకులు ఆదాలకు మద్దతు
## కోలాహలంగా మారిన ఆదాల క్యాంప్ కార్యాలయం
## ప్రతి ఒక్కరికి అన్నివిధాల అండగా ఉంటానని యువకులకు భరోసా
## మద్దతు తెలిపిన యువకులను అభినందించిన ఆదాల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 6)

యుద్ధంలో ఓడిన గెలిచిన రాజు రాజే అన్న సామెత నిత్యం ప్రజా సంక్షేమాన్ని ఆకాంక్షించే ప్రజా నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డికి సరిగ్గా సరిపోతుంది అనే వాస్తవాన్ని కొందరు యువకులు నిరూపించారు. సహజంగా ఎన్నికల్లో ఓడిపోతే కనీసం ఆ కార్యాలయం వైపు కన్నె చూసే నాయకులు, కార్యకర్తలు కనిపించరు అనేది అందరికీ తెలిసింది. అయితే అది తప్పు ఎప్పుడు ప్రజా సంక్షేమాన్ని కోరుకుంటూ, సాయం కోసం తన వద్దకు ఎవరు వచ్చినా లేదు అనకుండా సహాయం చేసే మంచి మనసున్న ప్రజా నాయకులు మాజీ మంత్రి, నెల్లూరు రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డికి ఏమాత్రం ప్రజాభిమానం తగ్గలేదని కొందరు యువకులు నిరూపించారు. అధికారం కోల్పోయి రెండు నెలలు కావస్తున్న నేపథ్యంలో స్వచ్ఛందంగా 30 మంది యువకులు ప్రజా నాయకులు ఆదాల ప్రభాకర్ రెడ్డికి సంపూర్ణ మద్దత్తు ప్రకటించి ఆయన వెంట అడుగులు వేస్తామని వైస్సార్సీపీ మహిళా నాయకురాలు కల్లూరు లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో ప్రకటించారు. మంగళవారం సాయంత్రం ఆదాల క్యాంపు కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల చెందిన 30 మంది యువకులు నెల్లూరు రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా యువకులు మాజీమంత్రి ఆదాల ప్రభాకర్ రెడ్డికి పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించి వారి సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ముందుగా రూరల్ మహిళ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కల్లూరు లక్ష్మీరెడ్డి ఆదాలకు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. తనపై నమ్మకముతో మద్దతు ప్రకటించిన యువకులను మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. యువకులు పెద్ద సంఖ్యలో ఆదాల క్యాంపు కార్యాలయం చేరుకోవడంతో నాయకులు, కార్యకర్తలతో కోలాహలంగా మారింది. ఆదాల ప్రభాకర్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి, జిందాబాద్ ఆదాల ప్రభాకర్ రెడ్డి, జై జగన్, జిందాబాద్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, జోహార్ వైఎస్ఆర్ అనే నినా దాలతో ఆదాల క్యాంపు కార్యాలయం మార్మోగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, మాజీ ఏయంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, జిల్లా వైస్సార్సీపీ యూత్ అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఏయంసీ డైరెక్టర్ తాడిప్రతి వెంకటేశ్వర్లు, కొండేటి నరసింహరావు, జిమ్ వంశీ, శశి, మధు తదితరులు ఉన్నారు.



# పారిశుద్ధ్య నిర్వహణ ప్రణాళికాబద్ధంగా చేపట్టండి

## కమిషనర్ సూర్య తేజ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 6)

నగర వ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని శానిటేషన్ అధికారులు, సిబ్బందిని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. నగర పారిశుద్ధ్య పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం స్థానిక గాంధీ బొమ్మ వద్ద స్వతంత్ర పార్కును కమిషనర్ సందర్శించారు. పార్కు లోపల పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా క్రమంతప్పకుండా చర్యలు తీసుకోవాలని, స్వచ్ఛంగా ఉంచుకునేలా పార్కు సందర్శకులకు అవగాహన కల్పించాలని సూచించారు. నగరంలోని అన్ని పార్కులను స్వచ్ఛంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రామలింగాపురం అండర్ బ్రిడ్జి పరిసరాల్లోని సిల్ట్ మొత్తాన్ని పూర్తిగా తొలగించి రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. డ్రైనేజ్ సదుపాయాలు లేని ప్రాంతాల్లో నూతన డ్రైను కాలువల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. బార్కస్ సెంటర్లో సెంట్రల్ లైటింగ్ కోసం ఏర్పాటు చేసిన కాంక్రీట్ దిమ్మ వాహనాలకు ప్రమాదకరంగా ఉందని గుర్తించి, వెంటనే తొలగించాలని కమిషనర్ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం స్థానిక పెద్ద బజారు లోని ఫ్రూట్స్ దుకాణాలను పరిశీలించిన కమిషనర్, పరిసర ప్రాంగణాలను స్వచ్ఛందంగా శుభ్రం చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. చెత్త సేకరణ వాహనాలకు క్రమంతప్పకుండా వాటర్ వాష్ చేయించాలని, చిన్నపాటి మరమ్మతులు నిర్లక్ష్యం చేయకుండా చేపట్టాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య రెడ్డి, శానిటేషన్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరరెడ్డికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కుందూరు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 6)

మండలంలోని పొదలకుంటపల్లె గ్రామానికి చెందిన గిద్దలూరు మండల ఎంపీపీ కడప లక్ష్మి తండ్రి చెరెడ్డి వెంకటేశ్వరరెడ్డి గుండెపోటుతో సోమవారం సాయంత్రం అకాల మరణం పొందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఇంచార్జి కుందూరు నాగార్జునరెడ్డి మంగళవారం పొదలకుంటపల్లెలోని వారి స్వగృహానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 6)

ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా జరిగింది. ఈ ధర్నాకి సంఘం అధ్యక్షుడు జి శేషయ్య అధ్యక్షత వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి గౌరవ అధ్యక్షుడు ఏవీ పుల్లారావు, పీ పేరయ్య, ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాంబాబు, ఉపాధ్యక్షులు ఎస్ రాబిన్, రవికుమార్ కార్యదర్శులు డి.శ్రీనివాసులు, గౌరవ సలహాదారులు ఎం .వెంకటేశ్వర రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు , ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అయ్యప్పరెడ్డి , ఈ క్రింది డిమాండ్ల మీద మాట్లాడారు. వాటిలో ప్రధానంగా.. ఈపీఎస్-95 పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.9,000లు డిఏతో కలిపి చెల్లించాలన్నారు. అదేవిధంగా హయ్యర్ పెన్షన్ కోసం ఆప్షన్ అందరికీ అమలు చేసి పెన్షన్ చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు రావలసిన పిఆర్సి, డిఎ, ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. సీనియర్ సిటిజనులకు రైల్వే ప్రయాణాల్లో రాయితీలు పునరుద్ధరించాలన్నారు. ఈపీఎస్ పెన్షనర్లకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలన్నారు. 01-07-2023 నుండి12వ పీఆర్సీ కోసం కమిషన్ నియమించి, ఐఆర్ వెంటనే ప్రకటించాలన్నారు. మెడికల్ రియంబర్స్మెంట్ పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు పెంచాలన్నారు.

# తెలుగు లిపిని కాపాడుకుందాం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 6)

తెలుగు లిపిని కాపాడుకుందాం అనే కార్యక్రమం చేకూరపాడు గ్రామంలోని వేణుగోపాల స్వామి ఓరియంటల్ హైస్కూలు నందు జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనిత ఆధ్వర్యంలో పాఠశాల పూర్వ విద్యార్థిని 'సువర్ణ' పాఠశాల వ్యవస్థాపకులతో ముఖ్యులైన 'శిరిగిరి పేరయ్య' విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఆరో తరగతి విద్యార్థులకు కొన్ని తెలుగు పదాలు డిక్టేషన్ చెప్పారు. విద్యార్థులచే ఆ పదాలను రాయించి తప్పులను సరిదిద్దారు. విద్యార్థులందరికీ తెలుగు బాషా పటుత్వాన్ని అలవరుచుకుంటూ ఆంగ్లంలో ఎలా పట్టు సాధించాలి, అనే విషయంపై కార్యక్రమంలో పాల్గొన్న 'తెలుగు పౌరసమాజం ' సంఘం నాయకులు నల్లూరి కాంతి, కొటారి జనార్ధన్, రహంతుల్లా , పత్రా శివా,విద్యార్థులకు వివరించి, విద్యార్థుల చేత తెలుగులో కవితలు రాయించారు. శాస్త్రీయ అలోచనా దృక్పథం గురించి , సివిక్ సెన్స్ గురించి వివరించి, విద్యనూ, భాషను మక్కువతో నేర్చుకోవాలన్నారు. ఓరల్ పరిక్ష నిర్వహించి, ముఖ్యంగా తెలుగు లిపిపై ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ.2000లు శశికుమార్‌కు, రెండో బహుమతిగా రూ.1000 రూపాయలు లాస్యప్రియ, హేమంత్‌లకు ఇవ్వడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి మాసం, ఒక్కో పాఠశాలను ఎన్నుకొని అందులో చేయనున్నట్లు కార్యక్రమ రూపకర్త, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు మారేపల్లి సూర్యకుమారి ప్రకటించారు.

# మంత్రి నారాయణ సహకారంతో మల్లెల సంజీవయ్య స్కూలును అభివృద్ధి చేస్తాం

## కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సతీమణి, మాజీ కార్పొరేటర్ సంధ్యమ్మ

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 6)

14వ డివిజన్‌లోని మల్లెల సంజీవయ్య హై స్కూల్ కు వచ్చి పరిశీలించిన కోటంరెడ్డి సంధ్య తరగతి గదుల్లో విద్యార్థులతో సంభాషించారు. పాఠశాల సౌకర్యాలను గురించి విద్యార్థులను ఉపాధ్యాయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా బాలాజీ నగర్ లో ఉన్న మల్లెల సంజీవయ్య ప్రభుత్వ స్కూలును అభివృద్ధి చేస్తామని ఆమె వెల్లడించారు. విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేరని.. తన దృష్టికి వచ్చినట్లు ఆమె అన్నారు. గతంలో మంత్రి నారాయణ చొరవతో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు.. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని.. డీఈవో, ఎంఈఓ ల దృష్టికి తీసుకెళ్లి ఉపాధ్యాయుల కొరతను లేకుండా చూస్తామని ఆమె హామీ ఇచ్చారు.. దాంతోపాటు పలు సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, ప్రధానంగా ప్లే గ్రౌండ్ లెవెలింగ్ చేయిస్తామని తెలిపారు. ప్రధాన సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు మంత్రి నారాయణతో పాటు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి దృష్టికి తీసుకెళ్తున్నట్లు వెల్లడించారు.. మల్లెల సంజీవయ్య స్కూల్ అంటే తమకెంతో ఇష్టమని.. ఈ స్కూల్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని సంధ్య అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, తానే మస్తాన్, పసుపులేటి మల్లిఖార్జున, ఎస్ కె సుభాన్ భాషా, శేషయ్య నాయుడు, ఎలమంద రెడ్డి, సుధాకర్ నాయుడు, మోహన్ నాయుడు, వినుకుల సుధా, శ్రీనివాస రావు, జలడంకి రమేష్, నవులూరు శ్రీకృష్ణ, అరుణ్, సుగుణమ్మ, ప్రభా, రషీద్, తిరుమలేష్, పవన్, సురేష్, నాగార్జున,వేణు, బూత్ కన్వీనర్లు, మహిళా కమిటీ సభ్యులు, హెడ్ మాస్టర్, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






## ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగురవేయాలి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 6)

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఏగరేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ శివారెడ్డి కోరారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మంగళవారం కంభం బీజేపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ నెల 13 నుంచి 15 తేదీ వరకు ప్రతి ఇంటి మీద జాతీయ పతాకం ఏర్పాటుకు పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు. రాబోయే రోజుల్లో పార్టీ మరింత అభివృద్ధి చెందడానికి ప్రతి కార్య కర్త కృషి చేయాలని సూచించారు. జిల్లా ఇన్చార్జి రవిశంకర్, జిల్లా జనరల్ సెక్రటరీ నరాల శ్రీనివాసరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ బ్రహ్మేంద్ర ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, అసెంబ్లీ కో కన్వీనర్ గుమ్మా రాముడు, జిల్లా ఎస్ సి మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, గిద్దలూరు పట్టణ అధ్యక్షుడు అపి సెట్టి ఉదయ్ శంకర్, గిద్దలూరు రూరల్ మండలం అధ్యక్షుడు కె తిరు పాల్ రెడ్డి, జిల్లా ఓబీసీ కార్యవర్గ సభ్యులు వీర చక్రం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకాశంకు ప్రత్యేక నిధులు కేటాయించినందుకు కేంద్రానికి ధన్యవాదాలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, ఆగస్టు 6)

మార్కాపురం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మార్కాపురం అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, జిల్లా ఇన్చార్జి రవిశంకర్ పాల్గొని శివారెడ్డి మాట్లాడుతూ ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో ప్రకాశం జిల్లాను వెనుక బడిన జిల్లాల్లో చేర్చి ప్రత్యేక నిధులు కేటాయించినందుకు కేంద్రానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని ముందు ముందు కేంద్రం యొక్క కరువు జిల్లాల సంబంధించి అనేక రాయితీలు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు . కార్యక్రమంలో నరాల శ్రీనివాసరెడ్డి, దేవిశెట్టి చంద్రశేఖర్, అమర సింహం శివప్రసాద్ రెడ్డి, శ్రీనివాస యాదవ్, లక్ష్మీ రెడ్డి శ్రీనివాస చౌదరి, రమణారెడ్డి, కరీం భాష, రామకృష్ణ, శ్యాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పోలీసులు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 6)

గిద్దలూరులో పోలీసులు మానవత్వం చాటుకున్నారు. ఓ వృద్ధుడు చెత్త కుప్పలో పడి ఉన్న విషయాన్ని గుర్తించి గిద్దలూరు అర్బన్ సీఐ సోమయ్యకు సమాచారం అందించారు. దీంతో సిఐ సోమయ్య ఆదేశాల మేరకు వృదుడు ఉన్న ప్రాంతానికి చేరుకున్న పోలీసులు వృద్ధుడు ఉన్న పరిస్థితిని చూసి చలించి పోయారు. వృద్ధుడు మూగవాడు కావడంతో అతను ఎక్కడ నుంచి వచ్చాడో ఎందుకు ఇక్కడ ఉన్నాడో చెప్పలేని పరిస్థితిలో ఉన్న విషయాన్ని గుర్తించారు. వృద్ధుడిని స్థానికంగా ఉన్నా సంజీవిని వృద్ధాశ్రమానికి తరలించి ఆశ్రయం కల్పించారు. వృద్ధుడి బంధువులు కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకు నేందుకు సీఐ సోమయ్య ప్రయత్నించిన ఫలితం కనిపించలేదు. వృద్ధుడు తన కుటుంబ సభ్యులు పట్టించుకోరని ఇక్కడే అనాధాశ్రమంలో ఉంటానని సైగలు చేస్తూ పోలీసులకు తెలిపాడు. దిక్కు తోచని స్థితిలో పడి ఉన్న వృద్ధుడిని సీఐ సోమయ్య పోలీసు సిబ్బంది అనాధాశ్రమంలో ఆశ్రయం కల్పించడంపై స్థానిక ప్రజలు పోలీసులపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

## పీసీపల్లిలో నేడు ఎమ్మెల్యే పర్యటన

## శంకుస్థాపన, మండల సమావేశంలో పాల్గొననున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, ఆగస్టు 6)

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం పీసీపల్లిలో పర్యటించనున్నారు. స్థానిక కస్తూరి భా గాంధీ పాఠశాలలో రూ.23.10 లక్షలతో నిర్మించనున్న లైబ్రరీ గది నిర్మాణానికి ఎమ్మెల్యే ఉగ్ర భూమి పూజ చేయనున్నారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగే మండలపరిషత్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత మొదటి సారిగా పీసీపల్లికి వస్తుండడంతో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలకనున్నారు. మండల పరిషత్ సమావేశంలో రైతుల సమస్యలతో పాటు వివిధ సమస్యల పరిష్కారానికి అధికారులను ఆదేశించనున్నారు. మండలపరిషత్ సమావేశం రోజునే నూతన తహశీల్దార్ ఉషారాణి కూడా బాధ్యతలు స్వీకరించనున్నారు.

## యుద్ధం నుంచి బౌద్ధం వరకు గద్దర్

### ప్రథమ వర్ధంతి సందర్భంగా రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కరిస్ట్) ఇంచార్జ్ ఎండ్లూరి బాలు ఘన నివాళులు




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 6)

గద్దర్ ఒక సాంస్కృతిక విప్లవం.. పాటను ఆయుధంగా మార్చిన ప్రజా గాయకుడు.. ప్రజల గొంతుకలో తాను ఒక గొంతుకై... తన పాటతో ప్రజల మనసును మెప్పించగలిగే ప్రజా గాయకుడు.1949 తెలంగాణ మెదక్ జిల్లాలో.. లక్ష్మమ్మ. శేషయ్య దంపతులకు.. గుమ్మడి విఠల రావుగా జన్మించిన గద్దర్. పుట్టినప్పటి నుంచి నేటి వరకు అంటే 75 సంవత్సరాలు తన గొంతు ప్రజల కోసం పాడింది ఆడింది ఇప్పుడు అలసిపోయి మూగబోయిన రోజుగా మిగిలింది.. కొన్ని కొన్ని సినిమా రంగాల్లో అద్భుతమైనటువంటి పాటలు పాడారు.. కారంచేడు లోని దళిత పులులమ్మ అనే పాటతో ఒక రాష్ట్రాన్ని కదిలించి ఆ పాట ద్వారా ప్రజలలో చైతన్యం కలిగించాడు. ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన మృతదేహాలను వాళ్ళ కుటుంబాలు అప్పగించాలని డిమాండ్ తీసుకు వచ్చి ప్రభుత్వంతో పోరాడి ఆ కోరికను నెరవేర్చారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సంఘాలకి కొన్ని నిషేధాలు ఉండేవి ఆ నిషేధాలు ఎన్టీఆర్ తో మాట్లాడి ఎత్తివేశారు.. ప్రభుత్వానికి ప్రజలకి మధ్య శాంతి యుతంగా వ్యవహరించాడు.. గొప్ప అంబేద్కరిస్ట్‌గా..ఒక బుద్ధిష్టుగా శాంతి యుతంగా మరణించడం చాలా బాధాకరం.. ఆయన లేకపోవడం వలన ఈరోజు సమాజంలో చాలా లోటు కనిపిస్తుంది.. ఆయన ఒక అంబేద్కరిస్ట్‌గా..ఒక బుద్ధిష్టుగా ఆయన ఆశయాలను.. మా రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కరిస్ట్ ) కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి ఎండ్లూరి బాలు కొనియాడారు.

## మాట నిలుపుకున్న ఎమ్మెల్యే ఉగ్ర

## విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 6)

మీకోసం మీ ఎమ్మెల్యే ఉగ్ర కార్యక్రమంలో భాగంగా ఇటీవల బీసీ కాలనీలో కొండ కింద కాలనీలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పర్యటన సందర్భంగా బీసీ కాలనీలోని ప్రజలు విద్యుత్ సమస్యను ఆయనకు వివరించారు. కొండ ప్రాంతం కావడంతో విద్యుత్తు స్తంభాలు లేక చీకటితో ఇబ్బందులు పడుతున్నామని, రాత్రిళ్లు పాములు వలన భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని మహిళలు ఉగ్రకు వివరించారు. విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని శ్రీరామ లక్ష్మి, పలువురు మహిళలు కోరడంతో ఎమ్మెల్యే ఉగ్ర వెంటనే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు. మంగళవారం బీసీ కాలనీలో విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. దీంతో ఎమ్మెల్యే ఉగ్ర సార్ థ్యాంక్స్ ఉగ్ర సార్ అంటూ బీసీ కాలనీ మహిళలు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.



## ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్ట్ 6)

ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ, ప్రకాశం జిల్లా యందు యస్.యస్.సి. , ఇంటర్మీడియట్ కోర్సుల యందు అడ్మిషన్లు చేయించుటలో భాగంగా జిల్లా కలెక్టరు ఎ.తమీమ్ అన్సారియ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. 14సం.లు నిండిన వారు యస్.యస్.సి. కోర్సు నందు చేరేందుకు పదో తరగతి పాసై ఒక ఏడాది గ్యాప్ వున్న వారు ఇంటర్మీడియట్ కోర్సు చేరుటకు అర్హులన్నారు. జిల్లా కలెక్టరు ఇందుకు సంబంధించిన పోస్టర్స్ అవిష్కరించారు. ఆర్థిక లేదా కుటుంబ సమస్యల వలన చదువు మధ్యలోనే మానివేసి ఇప్పుడు మరలా చదువుకోవాలనే వారికి ప్రభుత్వం అందిస్తున్న ఒకవరం ఓపెన్ స్కూల్ ద్వారా చదువుకో వడం అని వారు తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి డి.సుభద్ర మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ ప్రారంభమయ్యాయని, అవి ఈ నెల 28 వరకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియతో పాటు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, డీఆర్వో విశ్వేశ్వరరావు , జెడ్పి సిఈఓ మాధురి, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఈఓ డి సుభద్ర, ఎసి శివ కుమార్, ఒంగోలు ఎంఈవో కిషోర్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రిటైర్డ్ వీఆర్ఓ కారుమంచి పార్థివ దేహానికి నివాళులు




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 6)

రిటైర్డ్ విఆర్ఓ కారుమంచి రామకృష్ణారావు (బ్రహ్మేలు) పార్థివ దేహానికి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ప్రజా హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు పోతు కొండారెడ్డి, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సింగంపల్లి రాంప్రసాద్, దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు గోనా దానయ్య పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వారు తెలియజేశారు. భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు సింగరాజు సాయి మనోజ్, సాదు చలపతిరావు, మారెళ్ళ ఉమాకాంత్, సింగంపల్లి రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతయిన ఇంటి సామాను బూడిదపాలైన పదివేలు రూపాయలు నగదు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 6)
మార్కాపురం మండలం దరిమడుగు గ్రామంలో యలగందుల చెన్నమ్మ ఇంటిలో సోమవారం అర్ధరాత్రి వర్షం పడుతుండగా కరెంట్ బోర్డు తగలబడి ఫ్యాను, టీవీ , బట్టలు అగ్నికి ఆహుతయ్యాయి. కూలీ పనికి వెళ్లి సంపాదిం చుకున్న పదివేల రూపాయలు నగదు కాలి బూడిద అయినట్లు చెన్నమ్మ తెలిపారు. నా భర్త, నా కొడుకు లేరని, నా యందు దయ ఉంచి ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు విన్నవించుకున్నారు.

## ఈ పంట, కౌలు రైతు కార్డులపై తహసీల్దార్ సమీక్ష



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 6)
తహసీల్దార్ కార్యాలయంలో ఈ పంట, కౌలు రైతు కార్డులపై గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, వ్యవసాయ సలహాదారులకు తహసీల్దార్ ఎంవి కృష్ణారెడ్డి మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వీటిపై రైతులతో చర్చించి, అవగాహన కలిగించి లక్ష్యాలను చేరుకునే విధంగా చర్యలు చేపట్టాలని తహసీల్దార్ ఎంవీ కృష్ణారెడ్డి ఆదేశించారు. సమీక్ష సమావేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ జైనులాబ్దిన్, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## పేర్నమిట్ట ఎంపీపీ పాఠశాలకు లాప్‌టాప్ అందజేత

### శ్రీగిరి విద్యానిధి పథకం కింద పాఠశాలకు లాప్ టాప్ అంద చేసిన శ్రీగిరి నిర్వాహకులు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 6)
శ్రీగిరి విద్యానిధి పథకం కింద పేర్నమిట్టలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు మంగళవారం లాప్‌టాప్‌ను అందజేశారు. శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి ఆలూరు శ్రీనివాస చరణ రాజీవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలూరు ఝాన్సీ రాణి మాట్లాడుతూ కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్దేశ్వరానంద భారతీ స్వామి ఆశీస్సులతో శ్రీగిరి దేవస్థానం పూర్వ వ్యవస్థాపక ధర్మకర్త దివంగత ఆలూరు వేంకట రమణారావు ప్రారంభించిన శ్రీగిరి విద్యానిధి పథకం కింద ప్రతిభావంతులైన విద్యార్థులకు లాప్ టాప్‌లను అందచేయడంతో పాటు వారి చదువుకయ్యే ఖర్చులను భరించే వారని అదే సంప్రదా యాన్ని తాము కూడా కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. దానిలో భాగంగా విద్యార్థులకు పాఠశాల సిబ్బందికి ఉపయుక్త మయ్యేలా పేర్నమిట్ట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు లాప్ టాప్ ను అందజేసినట్లు పేర్కొన్నారు. తమ పాఠశాలకు లాప్ టాప్ అంద చేసిన శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులకు పాఠశాల నిర్వాహకులు సిబ్బంది విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## చుండూరు మాలల రక్తదారల ఫలితమే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ యాక్ట్

### దళితుడ్ని రాష్ట్రపతిని చేసింది చుండూరు ఉద్యమమే




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 6)
చుండూరు మాలల రక్తధారరల ఫలితమే నేటి దళితుల వజ్రాయుధం ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ అని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అన్నారు. మంగళవారం ఒంగోలు పట్టణంలోని తన కార్యాలయంలో చుండూరు మాలలకు నివాళి అర్పించిన అనంతరం నాగేంద్ర విలేకరులతో మాట్లాడారు. 1991 ఆగస్టు 6న చుండూరు నరమేధం జరిగిందన్నారు. దళిత ఉద్యమ చరిత్రను మార్చి రాసిన ఈ నరమేధంలో 8 మంది అక్కడికక్కడే మరణించారన్నారు. హత్యకు గురైన తన సోదరుడి మృతదేహం చూసి పరిశుద్ధరావు అనే దళితుడు గుండెపోటుతో మరణించారని, కిరాతకంగా హత్యలకు గురైన దళితుల శవాలకు పోస్ట్ మార్టమ్ నిర్వహించిన డాక్టర్ రవి చందర్ మనసు వికలమై ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. రాష్ట్రంలో ఉద్యమం తీవ్ర స్థాయిలో జరిగిందనీ, నిందితులను శిక్షించాలని, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని నిరాహారదీక్ష చేపట్టిన శిబిరం వద్ద జరిగిన పోలీస్ కాల్పుల్లో కొప్పెర్ల అనిల్ కుమార్ అనే యువకుడు ప్రాణాలు కోల్పోయారని, దీంతో దళితుల ఆందోళన ఢిల్లీకి మారిందన్నారు. ఢిల్లీలో జరిగిన చుండూరు దళితుల నిరసన సభలో మాజీ ప్రధాని వి.పి.సింగ్ మాట్లాడారన్నారు. 106 మంది ఎస్సీ,ఎస్టీ ఎంపీలు రాష్ట్రపతి ఆర్.వెంకట్రామన్ అపాయింట్మెంట్ కోసం రాష్ట్రపతి తలుపులు తెరుచుకోలేదన్నారు. దీంతో దళితులు రాష్ట్రపతి కావాలని డిమాండ్ తెరపైకి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలోనే కేరళకు చెందిన కేఆర్ నారాయణన్ రాష్ట్రపతి అయ్యారన్నారు. దళిత ఉద్యమ చరిత్రలో అనేక చారిత్రాత్మక మలుపులకు ఘట్టాలకు చుండూరు మాలల త్యాగం, చుండూరు ఉద్యమం కారణమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, అంబేద్కర్ యూత్ సొసైటీ అధ్యక్షులు వేలూరి శ్రీనివాస్, దళిత నాయకులు కాకుమాను రవి పాల్గొని ప్రసంగించారు.

## దళితులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం



(షణ్ముఖ వెలుగు, దక్కిలి, ఆగస్టు 6)
వెంకటగిరి నియోజకవర్గ పరిధిలో ఈ మధ్యకాలంలో జరిగిన సంఘటనలో దళిత గిరిజన సమస్యల పట్ల అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు గద్దల మునయ్య మండిపడ్డారు. ఈ సందర్భంగా గద్దల మునేయ్య మీడియా సమావేశంలో మాట్లాడుతూ దక్కిలి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో షరీనా దళిత విద్యార్థిని పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యంతో మృతి చెందుతే అందుకు నష్టపరిహారంగా ప్రభుత్వం నుండి షరీనా కుటుంబానికి ఇంత వరకు ఎలాంటి సహాయ సహకారములు అందలేదని, ఇంతలోనే మరొక దారుణం సైదాపురం మండలంలో చోటు చేస్కుందని, ఓ దళితుడు మల్లవరపు వీర రాఘవయ్య పై వైద్య శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మృతి చెందడం జరిగిందని, దీనిపై కూడా జిల్లా అధికారులు నత్త నడక ద్వారనిలో వ్యవహరిస్తారే తప్పా దళితుల సమస్యలు పరిష్కరించడం లేదని, ఉదాహరణకు గతంలో ఇదే సైదాపురం మండలంలో రాకేష్ అనే విద్యార్థి అగ్రకులాల పోలీస్ దాష్టికంతో మృతి చెందితే ఇంతవరకు వారి కుటుంబానికి హామీలు అమలు పరిచిన పరిస్థితి లేదని మండిపడ్డారు.ఇకనైనా ఉన్నతాధికా రులు నాడు దక్కిలి గురుకుల పాఠశాలలో జరిగిన షరీనా మరణం పై ఇచ్చిన హామీలకు,నేడు సైదాపురం మండలంలో వైద్య శాఖ అధికారుల నిర్లక్ష్యంతో మల్లవరపు వీర రాఘవయ్య మృతికి అధికార యంత్రాంగం సమాధానం చెప్పాలని, అలా జరగని తక్షణలో దళిత గిరిజనలు ఏకమై పోరాట ఉద్యమం మొదలు పెడతారని తెలిపారు.


## మేము సైతం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 6)
ఒంగోలులోని దత్తాత్రేయ కాలనీ నందు నివసిస్తున్న ఇద్దరు నిస్సహాయులకు మంగళవారం మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ ఎల్ జి గ్రూప్స్ అధినేత మల్లిడి వీర రాఘవ రెడ్డి ఆర్థిక సహాయంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. మేము సైతం ఫౌండేషన్ చైర్మన్ జనసేవ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఇద్దరి అన్నదమ్ములు నిస్సహా యులుగా ఒక పూరి గుడిసెలో తలదాచుకుంటూ ఇరుగు పొరుగువారు పెట్టిన అన్నం తింటూ చాలా ఇబ్బంది పడుతున్నారని, వీళ్ళకి గవర్నమెంట్ ద్వారా పెన్షన్ కూడా రావడం లేదని, గతంలో కూడా మేము సైతం ఫౌండేషన్ ద్వారా సహాయం చేయడం జరిగింది. ఈ మధ్యకాలంలో మా ఫౌండేషన్‌కి కాల్ చేసి కొద్దిగా నిత్యవసర సరుకులు ఇవ్వమని అడగగా మాకు అత్యంత ఆప్తులు బండారు వెంకటరమణ ద్వారా రాజమండ్రి వాస్తవ్యులు ఎస్-ఎల్‌జి గ్రూప్స్ అధినేత మల్లిడి వీర రాఘవరెడ్డి తెలుపగా వారు వెంటనే స్పందించి మేము సైతం ఫౌండేషన్ ద్వారా నిత్యవసర సరుకులు ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్‌జి గ్రూప్ సభ్యులు జయరాం, కిషోర్, భూపతి రమేష్, యాదల సుధీర్, మెకానిక్ శివ, వెంకట శివ, వెంకటరమణ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఏకేయూలో పీజీ కోర్సుల ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 6)
ఒంగోలులోని ఆంధ్ర కేసరి యూనివర్శిటీలో 2024 - 2025 విద్యా సంవత్సరానికి పి.జి.కోర్సుల అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు ఏ.కే.యూ. డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ జి సోమ శేఖర మంగళవారం విలేఖర్లకు తెలియ జేశారు. ఏ.పి.పి.జి.కామన్ ఎంట్రన్స్



ద్వారా విశ్వ విద్యాలయంలో ఉన్న కోర్సులకు గాను ప్రవేశాల ప్రక్రియకు సంబంధించి ఈ నెల 7నుంచి 12వ తేదీ వరకు రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని, ఆయన విద్యార్థులకు సూచించారు. ప్రస్తుతం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు ఆర్ట్స్ విభాగంలో ఏం.ఏ ఎకనామిక్స్, హిస్టరీ, సోషల్ వర్క్, ఇంగ్లీష్, తెలుగు, ఎం.ఎడ్, ఎం.కాం, ఎం.పి.ఎడ్ కోర్సులతో బాటు సైన్స్ విభాగంలో ఎం.ఎస్సీ ఎన్విరాన్మెంటల్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మ్యాథమాటిక్స్, స్టాటిస్టిక్స్, ఆక్వా కల్చర్, ఆర్గానిక్ కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, అనలిటికల్ కెమిస్ట్రీ తదితర కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. 2024 - 25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆంధ్ర కేసరి యూనివర్శిటీలో అడ్మిషన్ తీసుకోవాలనే విద్యార్థినీ, విద్యార్థులు ఇతర వివరాలకు డాక్టర్ జి. సోమ శేఖర, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్, ఆంధ్ర కేసరి యూనివర్శిటీ, ఒంగోలు నందు నేరుగా గాని, 9949088109, 8978496178 తదితర ఫోన్ నెంబర్‌లలో సంప్రదించ వచ్చునని ఏ.కే.యూ. డి.ఓ.ఏ.డాక్టర్ సోమ శేఖర విలేఖర్లకు వివరించారు.

## శివాలయంలో తహసీల్దార్ కృష్ణారెడ్డి పూజలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 6)
పొదిలి శివాలయంలో తహసీల్దార్ ఎంవీ కృష్ణారెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తహసీల్దార్ ఎం.వి కృష్ణారెడ్డికి పూలమాలవేసి శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు ఆలయ అధికారులు. కార్యక్రమంలో ఇన్చార్జి ఆర్ ఐ కిలారి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఐడి కార్డులు పంపిణీ







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 6)
ఉలవపాడు జీవాఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థినీ, విద్యార్థులకు ప్రిన్సిపల్ గారపాటి గోపీచంద్ ప్రకాష్, అధ్యాపక సిబ్బందిచే ఉచితంగా ఐడీ కార్డ్స్ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ గారపాటి గోపీ చంద్ ప్రకాష్, అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ పంట నమోదును పరిశీలించిన ఏవో





(షణ్ముఖ వెలుగు, అర్ధవీడు, ఆగస్టు 8)
అర్ధవీడు మండలం బోగోలు గ్రామంలో ఈ పంట నమోదును మండల వ్యవసాయ అధికారి షేక్ మహమ్మద్ పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. రైతు సోదరులందరూ ఖరీఫ్- 2024 సీజనులో సాగు చేసిన పంటలకు సంబంధించి ఆధార్ కార్డు, పొలానికి సంబంధించిన డాక్యుమెంట్స్ తో రైతు సేవా కేంద్రాలను సంప్రదించి గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ పంట నమోదు ప్రక్రియ ప్రారంభమైనదని తెలిపారు. అనంతరం గ్రామంలోని వరి నారు మడులను పరిశీలించి రైతులకు కొన్ని సూచనలు చేశారు: నారు పీకి ప్రధాన పొలంలో నాటడానికి వారం రోజులు ముందుగా ఎకరా నారుమడికి 1 కేజి కార్బోఫ్యురాన్ గుళికలు వేయాలని, ప్రతి 2 మీటర్లుకు 20సెంటీమీటర్ల దారులు తీసి వరినాట్లు వేయాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎఈఓ శివ, విఎఎ భారతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## విద్యార్థుల సౌకర్యంకు ప్రత్యేక బస్సులు నడపాలి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 6)

కంభం మండలం తురిమెళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కళాశాల విద్యార్థుల సౌకర్యం కోసం ప్రత్యేక బస్సులు నడపాలని తురిమెళ్ళ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ పెద్దలు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిని కోరారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో విద్యార్థుల అవస్థలను వివరిస్తూ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తురిమెళ్ళ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సోనీ, మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, సర్పంచ్ సుభద్ర, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నేటి యువతే రేపటి సమాజానికి ముఖ్యం

### అక్షర కాలేజ్ ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర






(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 6)

పామూరు పట్టణంలోని స్థానిక పువ్వాడి ఫంక్షన్ హాల్లో అక్షర జూనియర్ కాలేజ్ ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని కరస్పాండెడ్ కదిరి బాబు రంగారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి మాట్లాడుతూ నేటి యువతే రేపటి సమాజానికి ఎంతో ముఖ్యమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు రంతుల్లా, టిడిపి నాయకులు, జనసేన, నాయకులు, కార్యకర్తలు, అక్షర కాలేజ్ సిబ్బంది, పాల్గొన్నారు.

## డక్కిలి మండల నూతన తహసీల్దార్‌గా ఎం శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, డక్కిలి, ఆగస్టు 6)

డక్కిలి మండలం నూతన తహసీల్దార్ ఎం శ్రీనివాసులు మంగళవారం డక్కిలి మండల రెవెన్యూ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ కార్యాలయం సిబ్బంది పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం డక్కిలి మండలం ఎమ్మార్వో మాట్లాడుతూ డక్కిలి మండలంలో ఎమ్మార్వో గా బాధ్యతలు నిర్వర్తించడం చాలా ఆనందకరంగా ఉందని, ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కార మార్గం చూపేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. అదేవిధంగా డక్కిలి మండలంలో ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించి అర్జీల ద్వారా తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిస్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ రెవెన్యూ అధికారులు, మండల సర్వేర్లు, ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్లు, వీఆర్ఏలు, మండల కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఉద్యోగులకు మెడికల్ క్యాంప్







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 6)

కిమ్స్ హాస్పిటల్, ఒంగోలు , రైల్స్ హాస్పిటల్ బిట్రగుంట వారి ఆధ్వర్యంలో డాక్టర్ ప్రభాకర్ డాక్టర్ రమణారావు సహకారంతో, రైల్వే రిటైర్డ్, సర్వీస్ ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కిమ్స్ హాస్పిటల్ ఒంగోలు వారి సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులైన కార్డియాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, గైనకాలజి, ఆర్థోపెడిక్స్, ఆప్తల్మాలజి, జనరల్ మెడిసిన్ వైద్య నిపుణలతో పరీక్షలు నిర్వహించటంతో పాటు డాక్టర్ యొక్క విలువైన సలహాలను ఇవ్వటం జరిగింది. ఈ శిబిరంలో 162 మందికి పైగా ఉచిత రక్త పరీక్షలు, ఇసి.జి. కంటి పరీక్షలు నిర్వహించటంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిట్రగుంట రైల్వే హాస్పిటల్ నందు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ టిగిరి నాయుడు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.శ్రీ హరి రెడ్డి, మార్కెటింగ్ జనరల్ మేనేజర్ అమర్ నాథ్ పాల్గొన్నారు. అత్యాధునిక వైద్య సేవలు ప్రకాశం



జిల్లా వాసులకి ఎప్పటికపుడూ అందుబాటులోకి తీసుకుని రావడానికి సహకరించిన కిమ్స్ హాస్పిట్ మేనేజింగ్ డైరెక్టర్ బొల్లినేని భాస్కర



రావును, ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ టి గిరి నాయుడుకు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి శ్రీహరిరెడ్డి, జనరల్ మేనేజర్, మార్కెటింగ్ అమర్ నాథ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు







(షణ్ముక వెలుగు, ఒంగోలు, ఆగస్టు 6)

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు మంగళవారం కొండమిట్ట సీతారాంపురం వినాయకుడి గుడి దగ్గర ఒంగోలు ప్రాజెక్టు పరిధిలోని డీ సెక్టార్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగునాడు అంగన్వాడీ-డ్వాక్రా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దిశెట్టి వరలక్ష్మి పాల్గొని బిడ్డకు తల్లిపాలు యొక్క విశిష్టత, తల్లిపాలు ఎంత శ్రేష్టకరము, గురించి తల్లులకు అవగాహన కల్పించారు, ప్రతి ఒక్క తల్లి మంచి ఆహారాన్ని తీసుకొని బిడ్డలకు ఆరోగ్యకరమైన తల్లిపాలను అందజేయడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, ప్రాజెక్టు అధికారిణి కె ఫణిరాజకుమారి, సూపర్ వైజర్ ఎం అనురాధ, గుంజి విజయలక్ష్మి, మహిళా పోలీసులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, సూపర్వైజర్ పి విజయలక్ష్మి, తదితరులు హాజరయ్యారు.

## రోడ్లకు ఇరువైపులా అల్లుకుపోయిన ముండ్ల పొదలు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 6)

మాచర్ల నియోజకవర్గం మాచర్ల మండలంలోని జమ్మలమడక గ్రామంలో నివసిస్తున్న రైతులకు మేజర్ కట్టకి వెళ్ళు దారిలో రైతులు పండించే పంట పొలాలు ఉన్నాయి. రైతులు పంట పొలాలు చూడడానికి వెళ్లేటప్పుడు. మల్లవరం మేజర్ దగ్గర నుంచి గన్నవరం బ్రిడ్జి వరకు ముళ్ళ పొదలు. రోడ్డుకి రెండు ప్రక్కల పెరిగిపోవడంతో ఆ రోడ్డున పంట పొలాలకు వెళ్లే వాళ్లకి ఆ ముండ్ల పొదల వల్ల చర్మం మీద ఎక్కడపడితే అక్కడ తగిలి బాగా గాయాలవుతున్నాయి. ఆ రోడ్డుకి వెళ్లాలంటే భయంగా ఉండి మేజర్ కట్టకి సంబంధించిన అధికారులకి చెప్పడం జరిగింది. ఎన్నిసార్లు చెప్పినా అధికారులు స్పందించకపోవడంతో మాకు ఏం చేయాలో తెలియక పేపర్ స్టేట్మెంట్ ఇవ్వడం జరిగింది. అధికారులు ఇప్పుడైనా దీనిని గమనించి ఆ ముళ్ళ పొదలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు బోయిన నాగరాజు, బోయన మైసయ్య, కొండ నాగయ్య,కామనబోయిన వెంకటేశ్వర్లు,కామనబోయిన లింగయ్య, కామనబోయిన పెద్ద లింగయ్య, వేర్ల సైదులు,గోగుల యేసు రాజు, తాడబోయిన శివ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ దళితుల మార్గదర్శి మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య



(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, ఆగస్టు 6)

గద్దర్ దళితుల మార్గదర్శి ప్రజాయుద్ధనౌక, ప్రజావాగ్గేయకారుడు జననాట్య మండలి వ్యవస్థాపక సభ్యుడు గుమ్మడి విట్టల్ అలియాస్ గద్దర్‌కు మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య నివాళి అర్పించారు. మంగళవారం తాళ్లూరు అంబేద్కర్ నగర్లో గద్దర్ స్మారక సభ జరిగింది. ఈ కార్యక్రమంలో దారా అంజయ్య మాట్లాడుతూ ప్రజల సామాజిక బాధలను జానపద బాణీలో, ప్రజల మాటల్లో కలకాలం గుర్తుండేలా గద్దర్ గానం చేశాడన్నారు. గద్దర్ మాట పాట ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి అన్నారు. వెన్నులో రాజ్యం దించిన బుల్లెట్ గద్దర్ను భయపెట్టలేకపోయిందని, గద్దర్ ధైర్య సాహసాలే, గద్దర్ చూపిన సామాజిక బాధ్యతలే దళితులకు మార్గదర్శకం కావాలన్నారు. కార్యక్రమంలో బంటుపల్లి ఇస్మాయిల్, పులి కోటేసు, ఆరిక జైపాల్ రావు, సిఆర్పిఎఫ్ ఎస్ఐ జగన్మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 6)

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటు న్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ కాలనీలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి పట్టణ ప్రజల నీటి అవసరాలను తీర్చేందుకు ప్రస్తుతం ఉన్న బోర్ పాయింట్ల ద్వారా వచ్చే నీరు సరిపోవడం లేదన్నారు. గతంలో వినియోగంలో ఉండి, ప్రస్తుతం వినియోగించకుండా ఉన్న బోర్లను పరిశీలించేందుకు అర్బన్ కాలనీకి రావడం జరిగిందన్నారు. వీలైనన్ని ఎక్కువ బోర్ పాయింట్ల ద్వారా 20 వార్డుల్లోని పట్టణ ప్రజలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ వేణుగోపాల్. పబ్లిక్ హెల్త్ ఏఈ శ్రీరామ్‌మూర్తి, అహ్మద్ పాల్గొన్నారు.